
Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక


MAHESH KUMAR KOVURY
CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 126, పేజీలు - 08

గురువారం, జూలై 27, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## విశ్వనగరం చినుకు పడితే నరకం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వానపడితే అందరికీ ఆనందం ఉంటుంది. పంటలకు ఊపిరి పోస్తుంది. ఎంతోమందికి వానలు ఉపాధినిస్తాయి. కానీ హైదరాబాద్‌లో పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంటుంది. వర్షం కురిస్తే నగరవాసులు అల్లాడిపోతున్నారు. చినుకు పడితే వెన్నులో వణుకు పుడుతుంది. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. నగరం మొత్తం నదిని తలపిస్తుంది. కాలనీలు, బస్తీలు, లోతట్టు ప్రాంతాలన్నీ రోజుల తరబడి నీటిలో ఉండాల్సిన దుస్థితి. చిన్నపాటి వర్షం పడినా అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతోంది. వాహనాలు ముందుకు కదలలేక ట్రాఫిక్ జామ్ అవుతోంది. వర్షానికి నగరం రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. కొన్నిసార్లు గంట ప్రయాణం 6 గంటలు పడుతుందంటే పరిస్థితి తీవ్రత అర్థం చేసుకోవచ్చు.





### నీరు అంతా రోడ్ల పైకి

హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం కనీసం వర్షం నీరు వెళ్లేందుకు మార్గం చూపలేకుంది. ఇలాంటి పరిస్థితి రావడానికి కారణం చెరువులను ఆక్రమించడమే. కనుమరుగైన చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నామమాత్రమే. దీంతో చెరువుల్లోకి పోవాల్సిన నీరంతా రోడ్లపై చేరుతుంది. స్థానిక సంస్థలు, అధికార యంత్రాంగం, ప్రజల ఉమ్మడి అలసత్వంతో సిటీలోని చెరువులు ఉనికిని కోల్పోయాయి. లేక్స్ సిటీగా పేరు పొందిన హైదరాబాద్‌లో ఇప్పుడు అసలు లేక్స్ కనిపించడం లేదు. కొన్నేళ్లకు ఉన్నవి కూడా కనుమరుగు కావడం ఖాయం.

### పదేళ్ల క్రితమే హెచ్చరిక

నగర అభివృద్ధి నమూనాలో అధ్వానమైన విధానాలతో సిటీ మునుగుతోంది. ప్రకృతి సంపద, పర్యావరణం దెబ్బ తినడంలో పాలకవర్గాల నిర్లక్ష్యం ఎక్కువగా ఉంది. నగర పరిధిలోని చెరువు గుర్తింపు, ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేయాలని క్రితం హైకోర్టు పదేళ్ల క్రితం ఆదేశించింది. హెచ్ఎండీఏ కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటయిన కమిటీ చెరువుల పరిరక్షణ, ఎఫ్‌టీఎల్ ఆక్రమణలు అరికట్టడం, సుందరీకరణ బాధ్యతలు నిర్వర్తించాలి. కానీ హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ అధికారుల అలసత్వంతో చెరువులు కనుమరుగైనా పట్టించుకునేనాథులు లేకుండా

6లో

## పాక్‌కు హెచ్చరికలు

- పాకిస్థాన్‌కు హెచ్చరికలు చేసిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్
- అవసరమైతే మరోసారి నియంత్రణ రేఖ దాటేందుకు సిద్ధమని వెల్లడి
- కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వ్యాఖ్యానించిన కేంద్రమంత్రి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్‌లోకి అక్రమ చొరబాట్లు, ఉగ్రదాడులకు పాల్పడుతూ సరిహద్దుల్లో తరచూ కవ్విస్తున్న పాకిస్థాన్‌కు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరోసారి తీవ్ర హెచ్చరికలు చేశారు. భారత దేశాన్ని రక్షించుకునేందుకు మరోసారి గీత దాటేందుకు కూడా ఇండియన్ ఆర్మీ వెనుకాడదని ప్రత్యర్థికి గట్టిగా సమాధానం చెప్పారు. భారత్, పాక్ మధ్య జరిగిన యుద్ధంలో భారత బలగాల విజయానికి గుర్తుగా ఏటా నిర్వహిస్తున్న కార్గిల్ విజయ్ దివస్ వేళ రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత భూభాగాన్ని, దేశంపై దాడిని ఎదుర్కోవడంలో ఇండియన్ ఆర్మీకి ప్రభుత్వం, ప్రజలు అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తారని తేల్చి చెప్పారు. భారత దేశ గౌరవాన్ని, ప్రతిష్ఠను కాపాడుకునేందుకు భారత్, పాక్ సరిహద్దుల్లోని నియంత్రణ రేఖను దాటడానికి భారత సైన్యం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. సైన్యానికి మద్దతు ఇచ్చేందుకు ప్రజలు కూడా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. లద్ధాఖ్‌లోని ద్రాస్‌లో ఉన్న కార్గిల్ యుద్ధ స్మారకం వద్ద కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులకు నివాళులు అర్పించారు. కార్గిల్ యుద్ధంలో విజయం సాధించిన జులై 26 వ తేదీని దేశవ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుతున్నారు. పాకిస్థాన్ భారత్‌కు వెన్నుపోటు పొడిచిందని అందుకే మనం కార్గిల్ యుద్ధం చేయాల్సి వచ్చిందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు నివాళి అర్పిస్తున్నట్లు చెప్పారు. యుద్ధం వచ్చిన ప్రతీసారి, యుద్ధ వాతావరణం నెలకొన్నపుడు ప్రజలు సైన్యానికి, ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. సరిహద్దుల్లో అనుక్షణం శత్రుదేశం నుంచి

6లో

## హైకోర్టుకు ఎమ్మెల్యే వనమా

**- అనర్హత తీర్పు రిజర్వ్**

- హైకోర్టును ఆశ్రయించిన కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా
- తన ఎన్నిక చెల్లదని తీర్పుపై లంచ్ మోషన్

6లో



## సీఎం జగన్ రాయలసీమ ద్రోహి

- సీమ సాగునీటి ప్రాజెక్టులకు ద్రోహం
- జగన్ సర్కార్‌పై చంద్రబాబు ఆగ్రహం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** సీఎం జగన్ రాయలసీమ ద్రోహి అని ఈ ప్రాంతానికి చెందిన ప్రాజెక్టులకు సంబంధించి తీరని అన్యాయం చేశారని చంద్రబాబు అన్నారు. రాయలసీమకు అన్యాయం చేస్తున్నందుకు సీఎం జగన్‌కు సిగ్గనిపించడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి కోసం దేశాల మధ్య, రాష్ట్రాల మధ్య యుద్ధాలు జరిగాయన్నారు. రాయలసీమ అభివృద్ధి ఎన్టీఆర్ తీసుకొచ్చిన తెలుగు గంగ ప్రాజెక్ట్‌తోనే ప్రారంభమైందని చెప్పారు. కృష్ణ, గోదావరి నదుల అనుసంధానం వల్ల రాష్ట్రానికి మేలు జరుగుతుందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులపై తెలుగు దేశం పార్టీ హయాంలో రూ. 68,293 కోట్లు ఖర్చు పెడితే వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 22,165 కోట్లు మాత్రమే

6లో



## ఓఆర్ఆర్ టెండర్లపై రేవంత్ న్యాయపోరాటం

**- వివరాలు ఇవ్వట్లేదని హైకోర్టులో పిటిషన్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఓఆర్ఆర్ టెండర్ల సమాచారాన్ని గోప్యంగా ఉంచుతున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ వివరాలు తెలుసుకోవడానికి ఆర్టీఐని సంప్రదించినా వారు స్పందించట్లేదని ఆయన ఆరోపించారు. ఓఆర్ఆర్లీజు టెండర్లలో అక్రమాలు జరిగాయని వాటి వివరాల కోసం ఆర్టీఐ కూడా సమాచారం ఇవ్వకపోవడం ప్రభుత్వం నుంచి పెద్దగా స్పందన రాకపోవడంతో

6లో



## మన అమ్మాయిలు, మహిళలు మిస్సింగ్

**- ఎవరు బాధ్యత తీసుకుంటారు.?**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 2019 నుంచి 2021 మధ్య మహిళలు, బాలికల మిస్సింగ్‌పై రాజ్యసభకు కేంద్ర హోంశాఖ వివరాలు వెల్లడించింది. రాజ్యసభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రహోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, బాలికల అదృశ్యంపై రాజ్యసభలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా ఇచ్చిన సమాచారంపై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. పార్లమెంట్ సాక్షిగా నిజాలు వెల్లడయ్యాయని తెలిపారు. ఈ మేరకు బుధవారం రాత్రి పవన్ కళ్యాణ్ వరుస ట్వీట్లు చేశారు. 2019 నుంచి 2021 వరకు మూడేళ్లలో ఏపీలో మొత్తం 7,928 మంది బాలికలు, 22,278 మహిళలు అదృశ్యమయ్యారని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఏపీలో మన అమ్మాయిలు, మహిళలు ఎందుకు మిస్సింగ్ అవుతున్నారని ప్రశ్నించారు. దీనికి ఎవరు బాధ్యత తీసుకుంటారని నిలదీశారు. ఈ వ్యవహారంపై ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేడు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతారా అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. దీనిపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర హోం శాఖను, డీజీపీని మహిళా కమిషన్

6లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా వనమా లాంటివారే

**- షర్మిల వ్యాఖ్యలు, తెరపైకి కొత్త డిమాండ్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీపై ఎప్పుడూ ఏదో ఒక విమర్శలు చేస్తూ ఉంటారు వైఎస్ షర్మిల. తాజాగా కొత్త గూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుపై హైకోర్టు అనర్హత వేటు వేయడంపైన కూడా షర్మిల స్పందించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, బీఆర్ఎస్

6లో



## ఇది మోదీ ఇస్తున్న హామీ

- మూడోసారి గెలిచాక భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని వ్యాఖ్య
- బీజేపీ హయాంలో మౌలిక సదుపాయాలు పెంచినట్లు తెలిపిన మోదీ
- గ్రామాల్లో 4 లక్షల కిలో మీటర్ల రోడ్లు వేశామన్న ప్రధాని

6లో



## బాహుబలిలో కుంతల రాజ్యం.. జగన్ పాలనలో గుంతల రాజ్యం

- ఒంగోలులో హోరెత్తిన యువగళం పాదయాత్ర
- దారిపొడవునా జననీరాజనం, వినతుల వెల్లువ
- లోకేశ్‌ను కలిసిన న్యాయవాదులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు
- టీడీపీ అధికారంలోకి రాగానే అందరి సమస్యలూ పరిష్కరిస్తామని యువనేత హామీ

**ఒంగోలు (ప్రశ్న న్యూస్)** ప్రఖ్యాత సినీ దర్శకుడు ఎస్-ఎస్ రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి సినిమాలో కుంతల రాజ్యం

6లో



## కేంద్రంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానం

**- అనుమతించిన స్పీకర్**

6లో



## భద్రాచలం వద్ద ఉగ్ర గోదావరి

- రెండో ప్రమాద హెచ్చరిక
- ఏజెన్సీ గ్రామాలతో సంబంధాలు కట్

6లో



## సంపూర్ణ ఆరోగ్య యోగ పుస్తకం పంపిణీ



హకీంపేట (ప్రశ్న న్యూస్) హకీంపేట టి ఎస్ ఆర్ టి సి శిక్షణ కళాశాలలో ఆర్టీసీ డ్రైవర్లకు యోగ శిక్షణ తరువాత సమస్త ఆదాయం సంపూర్ణ ఆరోగ్యం యోగ పుస్తకాలను ఉచితంగా సిబ్బందికి యోగ గురువు ఆలే సత్తయ్య ధ్యానము ప్రాణయామాలు ఆసనాలు ఆహార నియమాల పట్ల పతాంజలి భాగ్యనగర్ దక్షిణ జిల్లా పంపిణీ చేశారు.

### కులం పేరుతో దూషించిన వ్యక్తిపై

## పోలీసులకు ఫిర్యాదు



**మంథని( ప్రశ్న న్యూస్ )** ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామ సర్పంచ్ పులిపాక నగేష్ ను అదే గ్రామానికి చెందిన ఒకరు కులం పేరుతో దూషించగా అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ముత్తారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ నగేష్ తెలిపారు. ఈ సంఘటనపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సర్వేయర్ అధికారులు హద్దులు నిర్ణయించిన గ్రామకంఠం భూమిని తన భూమి అంటూ అన్నం రాజమల్లు అనే వ్యక్తి అనవసర రాద్ధాంతం చేస్తున్నాడని తెలిపారు. అలాగే గ్రామంలోని స్మశాన వాటిక వద్ద నర్సరీ పనులు నిర్వహిస్తుండగా ఉపాధి కూలీల పనికి అడ్డుపడుతున్నాడని కార్యదర్శి ఇచ్చిన సమాచారంతో తాను అక్కడికి చేరుకుని రాజమల్లును వారించానని తెలిపారు. ఈ సందర్భంలో రాజమల్లు తనను కులం పేరుతో దూషించినట్లు తెలిపారు. తనతోపాటు ఉపాధి హామీ కూలీలను కూడా దూషిస్తూ గొడవకు దిగినట్లు తెలిపారు. దీంతో అకారణంగా తనను కులం పేరుతో చూసి దూషించిన రాజమల్లు పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన పుట్ట దంపతులు



**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణంలోని 7వ వార్డ్ లో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అంగన్ వాడి కేంద్రాన్ని బుధవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, మంథని మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ, భూపాలపల్లి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్ వార్డు కౌన్సిలర్ గర్రెపల్లి సత్యనారాయణ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఉపసర్పంచ్ బాగ్యలక్ష్మి

**- పలువురు కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు**



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణంలోని ఎస్ఎల్బీ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో మంథని మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పుప్పాల బాగ్యలక్ష్మి తిరుపతి దంపతులు, విలోచవరం మాజీ ఎంపీటీసీ లక్కాకుల స్వామి 30మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోచేరిన వారికి తెలంగాణ తొలి శాసన సభాపతి,ఎమ్మెల్సీ సిరికొండ మధుసుధనాచారీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులు అవలంభిస్తున్న తీరుకు విసుగు చెంది బీఆర్ఎస్ ప్రభుత్వం, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ఈ సందర్భంగా ప్రకటించారు.

## మాజీ స్పీకర్ మధుసూదనాచారికి ఘన స్వాగతం పలికిన మంథని ఎంపీపీ




**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని బొక్కల వాగు బ్రిడ్జి వద్ద పెద్దపల్లి జెడ్పి చైర్ పర్సన్ పుట్ట మధుకర్ ఆ ద, ్వ ర ్య ం లో ఏర్పాటుచేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ స్వర్గీయ జయశంకర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేసినతెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారికి మంథని ఎంపీపీ కొండ శంకర్ పూలగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. సిద్ధాంతకర్త ప్రొఫెసర్ స్వర్గీయ జయశంకర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేసినతెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారికి మంథని ఎంపీపీ కొండ శంకర్ పూలగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఆవిష్కరణ

**- ఆవిష్కరించిన మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి**



**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథని బొక్కల వాగు బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని బుధవారం తెలంగాణ శాసనసభ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. మంథని బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి పుట్ట మధు నేతృత్వంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మంథని మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ, ఎంపీపీ కొండ శంకర్, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఆకుల కిరణ్, టీఆర్ఎస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, మహిళా విభాగానికి చెందిన ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై విచారణ ఉండదా - సర్పంచ్ మాళోత్ రాజేందర్ నాయక్

**- అవినీతి కార్యదర్శిని బదిలీ చేయండి**



భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) పంచాయతీ నిధులు వాడుకున్న మద్రాస్ తండా కార్యదర్శి భూక్యా మంగీలాల్ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కించడం ఏమిటని మద్రాస్ తండా పంచాయతీ సర్పంచ్ మాలోత్ రాజేందర్ నాయక్ ప్రశ్నించారు. పంచాయతీ నిధులు పక్కదారి పట్టించిన విషయంపై మండల, జిల్లా స్థాయి పంచాయతీ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికి కార్యదర్శిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనుకంజ వేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ పంచాయతీ సెక్రటరీ చేసిన తప్పును కప్పి పుచ్చేందుకు కలెక్టరేట్ లో ఉన్నతాధికారి ఒకరు అండగా ఉన్నారని పంచాయతీ కార్యదర్శి తన సన్నిహితుల దగ్గర సర్పంచ్ కాదు కదా ఎంపీఓ కూడ ఏమి చేయలేరంటూ ప్రగల్భాలు పలుకుతున్నాడన్నారు. జిల్లా అధికారితో అతనకున్న సాన్నిహిత్యం గురించి తెలిసి సదరు పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారా అంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

## డబుల్ బెడ్ రూమ్ గృహాలకు గ్రహణం

**- తొమ్మిదేళ్లుగా ఇదే తంతు**
**- బీ ఆర్ ఎస్ హయాంలో ఒరిగిందేమీ లేదు**
**- కాంగ్రెస్ వస్తేనే మళ్లీ ఇందిరమ్మ గృహాల కల సాకారం**
**- రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ఆసిఫాబాద్ డబుల్ బెడ్ రూమ్ గృహాల నిర్మాణానికి గ్రహణం పట్టిందని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మ్యాడమ్ బాలకృష్ణ మండిపడ్డారు. బుధవారం నాడు ఆయన జిల్లాలో ముఖ్య కాంగ్రెస్ నాయకులతో కలసి కొమరం భీమ్ జిల్లాలో పర్యటించారు. సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లోని డబుల్ బెడ్ రూమ్ గృహాలను పరిశీలించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ గడచిన తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సమితి పేదల సంక్షేమం కోసం చేసింది శూన్యమన్నారు. ఆసిఫాబాద్ వేలాది మంది నిలువ నీడ లేని నిరుపేదలు ఉన్నప్పటికీ 1224 మందిని గుర్తించారని వివరించారు. ఇందులో 559 ఇండ్లను మాత్రమే నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టర్ కు అప్పగించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఇందులో 8 గృహాలు మాత్రమే పూర్తయ్యాయన్నారు. వాటి నిర్మాణం కూడా పూర్తి లోపభూయిష్టంగా ఉందని ఆరోపించారు.

కాంగ్రెస్ హయాంలో మాత్రమే నిరుపేదలకు గృహాల నిర్మాణం జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలను గుర్తించి వారికి భూములు కేటాయించి మరి ఇల్లు కట్టించి ఇచ్చారని గుర్తు చేశారు. తిరిగి ఇందిరమ్మ గృహాల నిర్మాణం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వప్రసాదరావు, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రావి శ్రీనివాస్, పిసిసి ప్రతినిధులు కృష్ణారెడ్డి, సరస్వతి, గణేష్ రాథోడ్, కాగజ్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, జిల్లా ఓబీసీ చైర్మన్ దాసరి వెంకటేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ మహిళల ఘోర ఊరేగింపు, హత్యాచారంపై భగ్గుమన్న న్యాయవాదులు

**- ఘటనను తీవ్రంగా ఖండించిన ఐలు రంగారెడ్డి జిల్లా యూనిట్ - మహిళల నగ్న ఊరేగింపు దేశానికే సిగ్గుచేటు అని మండిపాటు**
**- బాధితులకు సంఘీభావం ప్రకటించిన న్యాయవాదుల సంఘం - నిందితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలని డిమాండ్**




**రంగారెడ్డి ( ప్రశ్న న్యూస్ )** మణిపూర్‌లో ఇద్దరు మహిళలపై జరిగిన ఘోర ఘటనను ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా యూనిట్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు నిందితులపై ఉక్కు పాదం మోపాలని కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేసింది.మహిళలను వివస్త్రలను చేసి అనంతరం వారిని పొలాల వెంట ఊరేగించిన దారుణ ఘటనపై రంగారెడ్డి జిల్లా న్యాయవాద సంఘాలు భగ్గుమంటున్నాయి. ఈ మేరకు బాధిత మహిళలకు సంఘీభావాన్ని ప్రకటించాయి. ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘోర వీడియో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనపై ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది.మే 4న మధ్యాహ్నం 3 గంటల సమయంలో దాదాపు 1000 మంది దుండగులు కాంగ్‌పోక్పి జిల్లాలోని బి ఫైనోమ్ గ్రామంలోకి ఆయుధాలతో చొరబడ్డారు. ఎస్టీ రిజర్వేషన్లపై మైతీ, కుకీ జాతుల మధ్య చెలరేగిన వివాదం తీవ్ర ఘర్షణలకు దారితీసిన నేపథ్యంలో మణిపూర్ అట్టుడికిపోతోంది. మైతీలను ఎస్టీల్లో చేర్చేందుకు మణిపూర్ ప్రభుత్వ నిర్ణయమే హింసకు కారణంగా నిలిచింది. రాష్ట్ర సర్కారు చర్యలను గిరిజన ప్రజలైన కుకీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇద్దరు కుకీ మహిళలను నగ్నంగా ఊరేగించి, అనంతరం వారిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

### మహిళలకు రక్షణేదీ : ఐలు రంగారెడ్డి

సువిశాల భారతదేశంలో రోజురోజుకూ మహిళలపై జరుగుతున్న నేరాలు పెరుగుతున్నట్లు ఇటీవలే పలు నివేదికలు వెల్లడయ్యాయి. దీంతో మహిళల్లో మరింత ఆందోళన పెరిగింది. సమాన్యుల నుంచి ప్రముఖులు, సినిమా స్టార్లు, ఆఖరికి రాజకీయ నాయకుల వరకు అంతా మహిళలను వేధిస్తున్నారని ఆయా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. దీనిపై రంగారెడ్డి జిల్లా ఐలు న్యాయవాద సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలను, పురుషులే తమ కుటుంబ సభ్యులుగా భావించి రక్షించుకోవాలని సూచించారు. అంతేగానీ స్త్రీలను లైంగికంగా వేధిస్తూ వారిని మర యంత్రాలుగా చూడకూడదని తేల్చి చెప్పింది. మహిళల రక్షణకు సమాజమంతా నడుం బిగించాలని డిమాండ్ చేసింది.

సామాన్య మహిళల నుంచి ప్రముఖ మహిళల వరకు ఎవరికీ రక్షణ లేకుండా పోతోందని సంఘం వాపోయింది. ఈ మేరకు ఉమెన్ ప్రొటెక్షన్ యాక్టు 2023 పేరిట మరో బిల్లును పరిశీలించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. నిత్యం దేశంలో ఎక్కడో చోట విద్యార్థినులపై, యువతులపై, మహిళలపై, వృద్ధులపై అఘాయిత్యాలు, లైంగిక దాడులు, రేపులు, హత్యాచారాలు జరుగుతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మెరుగైన సమాజం నిర్మితం కావాలంటే స్త్రీలు సురక్షితంగా ఉంటేనే అది సాధ్యమని ఐలు రంగారెడ్డి సంఘం స్పష్టం చేసింది.

### వర్షాకాల సమావేశాల్లోనే అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు పెట్టాలి..

ప్రస్తుతం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తీవ్ర గందరగోళ పరిస్థితుల మధ్య కొనసాగుతున్నాయి. మణిపూర్ రాష్ట్రంలో మహిళల పట్ల జరిగిన దారుణ సంఘటలను కేంద్రం సీరియస్ గా తీసుకుని నిందితులపై తీవ్ర చర్యలు తీసుకోవాలని ఐలు (ఆలిండియా లాయర్స్ అసోసియేషన్) రంగారెడ్డి డిమాండ్ చేసింది.ఇదే సమావేశాల్లో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టు 2023 బిల్లును ప్రవేశపెట్టాలని సంఘం డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న వేలాది న్యాయవాదులకు రక్షణ కల్పించే బిల్లును కేంద్రం రూపొందించాలని సంఘం ప్రధాన కార్యదర్శి మోత్కూరి వనజ కోరారు. ఇప్పటికే న్యాయవాదుల సంరక్షణ చట్టం ఆలస్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు.

### తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలి

కేంద్రం న్యాయవాదుల రక్షణ బిల్లును ప్రవేశపెట్టకపోతే, దీనిపై తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని సంఘం కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిలు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టు కోసం ఆర్డినెన్స్ జారీ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ యాక్ట్ అమల్లోకి వస్తేనే మహిళా న్యాయవాదుల మాన, ప్రాణాలను రక్షించుకోగలమన్నారు. ప్రస్తుతం సమాజంలో నేరాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని న్యాయవాదుల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.

## తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయ గౌడ్

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలంలో తీన్మార్ మల్లన్న ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ అనంతరం నర్సాపూర్ నియోజకవర్గంలో రిజినల్ రింగ్ రోడ్ వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నారాని వివరించారు. %===% మీద చెస్తున్న పోరాటానికి తామ మధతు ఇవ్వాలని కోరారు. మల్లన్న మట్లడుతు శనార్థి తెలంగాణ పత్రిక ఎప్పుడు పేద ప్రజల కోసం పోరాడుతుంది అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న అంజనేయులు గౌడ్ ని అభినందించారు. రిజినల్ రింగ్ రోడ్ పోరాటానికి పూర్తి మద్దతు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వన్ కౌడిపల్లి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కౌడిపల్లి మండలం అధ్యక్షులు యెల్లగారి శ్రీనివాస రావు శివంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ నర్సాపూర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్ నర్సాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ నర్సాపూర్ మండల ఉప్ప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ గౌడ్ మెదక్ జిల్లా యుత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నర్సాపురం మండలం బీసీ సెల్ ఉపాధ్యక్షులు చంద గౌని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

# అవిశ్వాసమా...అతి విశ్వాసమా

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో మణిపూర్‌లో కొనసాగుతున్న జాతి హింసపై పార్లమెంట్ అట్టుడుకుతోంది. కొందరు సభ్యులతో ఉన్న గుంపు ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ అంశంపై పార్లమెంట్ లో చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యంగా ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో మొదటి రోజు నుంచి లోక్ సభ, రాజ్యసభలో సమావేశం ప్రారంభం అయిన కొంత సమయానికే మరుసటి రోజుకు వాయిదా పడుతూ వస్తున్నాయి. ప్రధాని మోదీ ప్రకటన చేయకపోవడంతో ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది.లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 543 . ప్రభుత్వ ఏర్పాటుకు సాధారణ మెజార్టీ బలం 272. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమికి 300లకుపైగా సభ్యులు ఉన్నారు. ప్రతిపక్ష కూటమి ఇండియా ఏం చేసినా సరే వారి అవిశ్వాసం కచ్చితంగా వీగిపోతుంది. మంత్రిమండలిపై ప్రవేశపెట్టే ఈ అవిశ్వాస తీర్మానానికి కనీసం 50 మంది సభ్యుల మద్దతు అవసరం. ప్రతిపక్షాలు ఈ తీర్మానం ప్రవేశపెట్టడానికి స్పీకర్ అనుమతించాల్సి ఉంటుంది. ఒకవేళ తీర్మానానికి స్పీకర్ అనుమతినిస్తే, 10 రోజుల్లోగా స్పీకర్ నిర్ణయించిన తేదీల్లో చర్చ జరగాలి. తరువాత ఓటింగ్ జరిగి, ప్రభుత్వం కనుక ఓడిపోతే వెంటనే మంత్రిమండలి రాజీనామా చేస్తుంది. ప్రభుత్వం కూలిపోయిందంటారు. అవిశ్వాసంపై స్పీకర్ అనుమతి జరిగితే.. చర్చలో భాగంగా కేంద్ర ప్రభుత్వంపై గట్టిగా గొంతు విప్పవచ్చు అనేది ఇండియా కూటమి ప్లాన్ గా కనిపిస్తోంది. దేశంలో 2018లో చివరిసారిగా ప్రధాని మోదీ ప్రభుత్వంపై విపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టగా.. ఏన్డీఏ కూటమికి 320కి పైగా ఓట్లు రాగా, విపక్షాల తీర్మానానికి కేవలం 126 సభ్యులు మద్దతిచ్చారు.మణిపూర్ హింసాకాండపై లోక్‌సభలో రూల్ 193 కింద మణిపూర్ అంశంపై చర్చించాలని విపక్షాలు నోటీసులు ఇచ్చాయి.కాగా, రాజ్యసభలో ప్రతిపక్షాలు ఈ అంశంపై చర్చించేందుకు రూల్ 176, రూల్ 267 కింద నోటీసులు ఇచ్చాయి. ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నా కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ సినిమాటోగ్రాఫ్ (సవరణ) బిల్లు, 2023ని రాజ్యసభలో ప్రవేశపెట్టారు. విపక్షాలు మణిపూర్ అంశంపై చర్చకు పట్టుబట్టడంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. రెండోరోజు సమావేశాలలో చర్చ జరగాలని విపక్షాలు నినాదాలు చేయగా.. లోక్‌సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, మణిపూర్ పరిస్థితిపై ప్రతిపక్ష పార్టీలు సీరియస్‌గా లేవని వ్యాఖ్యానించారు. ఇలాంటి చర్యతో దేశం సిగ్గుతో తల దించుకునేలా ఉందన్నారు. మణిపూర్ అంశంపై ప్రధాని మోదీ ప్రకటన చేయాలని వర్షాకాల సమావేశాలు 3వ రోజు (సోమవారం) సైతం విపక్షాలు పట్టుబట్టాయి. చర్చకు ఎన్డీఏ ప్రభుత్వం సిద్దంగా ఉన్నా, విపక్ష పార్టీలు సహకరించడం లేదని హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ విపక్షాలు నినాదాలు చేయడంతో పార్లమెంట్ ఉభయ సభలు సోమవారం సైతం వాయిదా పడ్డాయి. రాజ్యసభలో ఛైర్మన్ ఆదేశాలను పదేపదే ఉల్లంఘించినందుకు రాజ్యసభలో ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ ఆప్ నేత సంజయ్ సింగ్‌ను ఈ సమావేశాల నుంచి సస్పెండ్ చేశారు. ఇదే రోజు మూడు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు.ప్రతిపక్ష పార్టీ సభ్యుల నినాదాల మధ్య మంగళవారం బహుళ-రాష్ట్ర సహకార సంఘాల (సవరణ) బిల్లు, 2022ను లోక్‌సభ ఆమోదించింది. మణిపూర్ అంశంపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నా, విపక్షాలు సహకరించడం లేదని అమిత్ షా అంటున్నారు. మణిపూర్ అంశంపై ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ స్పందించాలన్న ఉద్దేశంతో, అలాగే, మణిపూర్ హింస పై సమగ్ర చర్చ జరగాలన్న లక్ష్యంతో విపక్షం ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడ్తోంది. నిజానికి, బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయేకు లోక్ సభలో సంపూర్ణ మెజారిటీ ఉంది. అందువల్ల, విపక్ష అవిశ్వాస తీర్మానం నెగ్గే అవకాశమే లేదు. లోక్ సభలో మెజారిటీకి అవసరమైన సభ్యుల సంఖ్య 272 కాగా, బీజేపీకి స్వయంగా 303 మంది సభ్యులున్నారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మొదటి అవిశ్వాస తీర్మానం 2018, జులై లో విపక్షం ప్రవేశపెట్టింది. ఆ అవిశ్వాస తీర్మానాన్ని అధికార పక్షం ఓడించింది. నాటి ఓటింగ్ లో అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 126 మంది, వ్యతిరేకంగా 325 మంది ఎంపీలు ఓటు వేశారుఎంత పోరాడినా ప్రధాని మోదీ మణిపూర్ అంశంపై ప్రకటన చేయకపోవడంతో.. పార్లమెంట్‌లోని రాజ్యసభ లో మల్లికార్జున్ ఖర్గే ఛాంబర్‌లో విపక్ష నేతలు సమావేశమై అవిశ్వాస తీర్మానానికి నిర్ణయించుకున్నట్లు ఓ నేత తెలిపారు.మొరార్జీదేశాయ్... అవిశ్వాస తీర్మానంలో ఓడిపోయిన మొదటి ప్రధానిగా నిలిచారు. తొలి కాంగ్రెసేతర ప్రధాని కూడా ఆయనే. 1చివరగా ఓడింది అటల్ బిహారి వాజ్‌పేయ్. 1999లో తీర్మానంలో కేవలం ఒక్క ఓటు తేడాతో ఓడిపోయి వాజ్‌పేయి ప్రభుత్వం కూలిపోయింది.

# పూలను వండుదాం..





క్యాలీ ఫ్లవర్ పువ్వులు వెన్నముద్దల్లా ఉంటాయి. సరిగ్గా వండితే గొంతులోకి రుచిగా జారుతాయి. తెలుగువారి వంట గదుల్లోకి లేటుగా వచ్చినా లేటెస్ట్ రెసిపీతో ఎప్పటికప్పుడు తన రుచిని చాటుకుంటూనే ఉంది ఈ పువ్వు. ఫైబర్ ఎక్కువగా ఉండే క్యాలీ ఫ్?వర్ ఆరోగ్య ప్రియుల పట్టికలో మొదటి వరుసలో ఉండాలి. ఈ ఫ్లవర్ ఫ్లేవర్స్‌ని ఎంజాయ్ చేయండి.

**పాప్‌కార్న్ క్యాలీఫ్లవర్ :** కావలసినవి: పంచదార– 4 టీ స్పూన్లుబీ ఉప్పు – టీ స్పూనుబీ కారం – టీ స్పూనుబీ పసుపు – టీ స్పూనుబీ ఉల్లి పొడి – అర టీ స్పూనుబీ వెల్లుల్లి పొడి – అర టీ స్పూనుబీ క్యాలీఫ్లవర్ – చిన్న పువ్వుబీ కుకింగ్ స్ప్రే – తగినంతబీ (ఇందులో పదార్థాలు సూపర్ మార్కెట్లలో కాని బేకరీలలో కాని







దొరుకుతాయి).

**తయారీ:**ముందుగా అవెన్‌ను 400 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గర వేడి చేసుకోవాలి బేకింగ్ షీట్ మీద అల్యూమినియం ఫాయిల్ వేయాలి ఒక పాత్రలో పంచదార, ఉప్పు, కారం, పసుపు, ఉల్లి పొడి, వెల్లుల్లి పొడి వేసి బాగా కలపాలి క్యాలీఫ్లవర్‌ను చిన్న చిన్న ముక్కలుగా తరిగి వేడి నీళ్లలో శుభ్రంగా కడిగి తడిపోయే వరకు నీడలో ఆరబెట్టాలి బేకింగ్ షీట్ మీద క్యాలీ ఫ్లవర్ తరుగు పల్చగా పరవాలి కుకింగ్ స్ప్రేను అన్నిటి మీద తేలికగా స్ప్రే చేయాలి కలిపి ఉంచుకున్న మసాలాను వీటి మీద చల్లాలి సుమారు 30 నిమిషాలు అవెన్‌లో ఉంచి తీసి వేడివేడిగా అందించాలి.



**ఆలూ గోబీ :** కావలసినవి: నూనె – టేబుల్ స్పూనుబీ జీలకర్ర – టీ స్పూనుబీ వెల్లుల్లి రేకలు – 4బీ అల్లం తురుము – టీ స్పూనుబీ బంగాళ దుంపలు –2 (ఉడికించి తొక్క తీసి, పెద్ద పెద్దబీ ముక్కలుగా కట్ చేయాలి)బీ పసుపు – అర టీ స్పూనుబీ మిరప కారం – అర టీ స్పూనుబీ జీలకర్ర పొడి – టీ స్పూనుబీ కరివేపాకు – 2 రెమ్మలుబీ ఉప్పు – తగినంతబీ క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ కొత్తిమీర తరుగు – టీ స్పూను.

**తయారీ:** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము వేసి వేయించాలి బంగాళ దుంప ముక్కలు వేసి బాగా కలపాలి పసుపు, కారం, జీలకర్ర, గరం మసాలా, ఉప్పు, కరివేపాకు, ఆరేడు నిమిషాలు మధ్యమధ్యలో కలుపుతుండాలి

క్యాలీ ఫ్లవర్, కొత్తిమీర తరుగు జత చేసి బాగా కలపాలి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించి దింపేయాలి.

**క్యాలీఫ్లవర్ ఆవకాయ** కావలసినవి: క్యాలీఫ్లవర్ తరుగు – మూడు కప్పులుబీ ఆవాలు – ఒకటిన్నర టీ స్పూన్లుబీ మెంతులు – అర టేబుల్ స్పూనుబీ నిమ్మరసం – 2 టేబుల్ స్పూన్లుబీ కారం – 100 గ్రా.బీ నువ్వుపప్పు నూనె – పావు కేజీబీ పసుపు – పావు టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ వెల్లుల్లి రెబ్బలు – 10.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా కడగాలి ఉప్పు జత చేసిన నీళ్లు గోరు వెచ్చని నీళ్లలో క్యాలీఫ్లవర్ తరుగును సుమారు పది నిమిషాలు ఉంచాక, నీళ్లను వడకట్టాలి తడి పూర్తిగా పోయేవరకు క్యాలీఫ్లవర్‌ను నీడలో ఆరబెట్టాలి బాణలిలో



నూనె పోసి కాగాక, క్యాలీఫ్లవర్ తరుగు వేసి సన్న మంట మీద సుమారు ఐదు నిమిషాలు వేయించి, నూనె తీసి పక్కన ఉంచాలి (నూనెలోనే ఉంచితే ముక్కలు మెత్తబడిపోతాయి)

బాణలిలో నూనె లేకుండా మెంతులు వేయించి, చల్లారాక పొడి చేసి పక్కన ఉంచుకోవాలి ఆవాలను ఎండబెట్టి, మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి పెద్ద పాత్రలో క్యాలీఫ్లవర్ ముక్కలు, పక్కన ఉంచిన నూనె వేసి కలపాలి ఆవ పొడి, మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు, మెత్తగా చేసిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి



నిమ్మరసం వేసి మరోమారు కలపాలి˘తడి లేని జాడీలో నిల్వ చేసుకోవాలి (ఫ్రిజ్‌లోఉంచితే నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది విడిగా ఉంచితే 15 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది)

వేడివేడి అన్నంలో, కమ్మటి నెయ్యితో క్యాలీఫ్లవర్ ఆవకాయ అందిస్తే రుచిగా ఉంటుంది.

**ఉల్లిపాయ క్యాలీఫ్లవర్ సూప్** కావలసినవి: రౌండ్ బ్రెడ్ – 1 స్లైసుబీ వెన్న – 2 టేబుల్ స్పూన్లు (కరిగించాలి) సూప్ కోసంబీ ఉల్లి తరుగు – కప్పుబీ క్యాలీఫ్లవర్ తరుగు – కప్పుబీ వెల్లుల్లి



రెబ్బలు –2 (సన్నగా తరగాలి)బీ బటర్ లేదా ఆలివ్ ఆయిల్ – 2 టేబుల్ స్పూన్లుబీ మైదా పిండి – టేబుల్ స్పూనుబీ ఉడికించిన కూరగాయల నీళ్లు (వెజిటబుల్ స్టాక్) – 2 కప్పులుబీ పాలు– కప్పు (చిక్కటివి)బీ కుంకుమ పువ్వు – చిటికెడుబీ ఉప్పు – తగినంతబీ మిరియాల పొడి – 2 టీ స్పూన్లు.

**బ్రెడ్ బౌల్ తయారీ:** బ్రెడ్ పై భాగంలో గుండ్రంగా కట్ చేసి బౌల్ మాదిరి చేసుకోవాలి

కరిగించిన బటర్‌ను బ్రెడ్ లోపలి భాగమంతా పూతలా పూయాలి అవెన్‌ను 350 డిగ్రీల దగ్గర ప్రీహీట్ చేసి, బ్రెడ్ బౌల్స్‌ను సుమారు 20 నిమిషాలు బేక్ చేయాలి.

సూప్ తయారీ: పాన్‌లో బటర్ లేదా ఆలివ్ ఆయిల్‌ను వేడి చేసి వెల్లుల్లి రెబ్బలు వేసి కొద్ది సేపు వేయించాలిఉల్లి తరుగు, క్యాలీఫ్లవర్ తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి మైదా పిండి వేసి బాగా కలపాలి˘వెజిటబుల్ స్టాక్ జత చేసి బాగా కలపాలి పాలలో కలిపిన కుంకుమ పువ్వు, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి, మరిగాక సన్నని మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచితే సూప్ బాగా చిక్కబడుతుంది సూప్‌ను బ్రెడ్ బౌల్స్‌లో వేసి వేడివేడిగా అందించాలి. (బ్రెడ్ బౌల్స్ అవసరం లేదనుకుంటే, మామూలు పాత్రలో సూప్ సర్వ్ చేసుకోవచ్చు).

**క్యాలీఫ్లవర్ పరాఠా** కావలసినవి: క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ పచ్చి మిర్చి ముద్ద – టీ స్పూనుబీ ధనియాల పొడి – టీ స్పూనుబీ ఉప్పు –తగినంతబీ నూనె –తగినంతబీ గోధుమపిండి – 3 కప్పులు.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను చిన్నచిన్న ముక్కలుగా కట్‌చేసి, గోరువెచ్చని నీటిలో పది నిమిషాలు ఉంచి తీసేయాలి తగినన్ని నీళ్లు, ఉప్పు జత చేసి మెత్తగా ఉడికించాలి

పెద్ద పాత్రలో గోధుమ పిండి, ఉడికించిన క్యాలీఫ్లవర్, పచ్చి మిర్చి ముద్ద, ధనియాల పొడి, ఉప్పు వేసి చపాతీలా కలపాలి (అవసరమనుకుంటేనే నీళ్లు జత చేయాలి) పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేసి పక్కన ఉంచాలి ఒక్కో ఉండను పరాఠాలా జాగ్రత్తగా ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి కాల్చాలి కుర్మాతో కాని, పెరుగుతో కాని తింటే రుచిగా ఉంటాయి.

**క్యాలీ ఫ్లవర్ 65 :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1 (మీడియం సైజుది)బీ కరివేపాకు – 3 రెమ్మలుబీ మైదా పిండి – 2 టేబుల్ స్పూన్లుబీ బియ్యప్పిండి – 1 టేబుల్ స్పూనుబీ కార్న్ ఫ్లోర్ – 1 టేబుల్ స్పూనుబీ మిరప కారం – 2 టీ స్పూన్లుబీ గరం మసాలా – ఒక టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ పసుపు – పావు టీ స్పూనుబీ అల్లం వెల్లుల్లి ముద్ద – రెండు టీ స్పూన్లుబీ నూనె – వేయించటానికి తగినంత.

**తయారీ:** ఒక పాత్రలో మైదా పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, మిరప కారం, గరం మసాలా, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి కొద్దిగా నీళ్లు జత చేసి కలపాలి క్యాలీఫ్లవర్‌ను శుభ్రం చేసి, చిన్న చిన్న ఫ్లవర్స్‌లా వచ్చేలా విడదీయాలి ఒక పాత్రలో నీళు ,, పసుపు, కొద్దిగా ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి కొద్దిగా వేడయ్యాక, విడదీసిన క్యాలీఫ్లవర్‌ను అందులో వేసి కొద్దిసేపు ఉడికించి తీసేసి, కలిపి ఉంచుకున్న పిండి మిశ్రమానికి జత చేయాలి స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, కొద్దికొద్దిగా తీసుకుంటూ నూనెలో వేసి బాగా వేగాక, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి కరివేపాకుతో అలంకరించి వేడివేడిగా సర్వ్ చేయాలి˘అన్నం, చపాతీలలోకి మాత్రమే కాదు, స్నాక్‌లా తిన్నా కూడా రుచిగా ఉంటుంది.

**క్యాలీ ఫ్లవర్ బోండా** కావలసినవి: క్యాలీ ఫ్లవర్ – అర కేజీ (చిన్న చిన్న పువ్వులుగా విడదీసుకోవాలి)బీ సెనగ పిండి – పావు కేజీబీ బియ్యప్పిండి – 50 గ్రా.బీ పచ్చి మిర్చి – 7బీ మిరప కారం – అర టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ నూనె – 2 టేబుల్ స్పూన్లు (పిండి కలుపుకోవటానికి)బీ జీలకర్ర – అర టీ స్పూనుబీ కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లుబీ బేకింగ్ సోడా – పావు టీ స్పూనుబీ నీళ్లు – తగినన్నిబీ నూనె – వేయించడానికి తగినంత.

**తయారీ:** పచ్చి మిరపకాయలను శుభ్రంగా కడిగి మిక్సీలో వేసుకుని మెత్తగా చేసుకోవాలి˘జీలకర్ర జత చేసి మరోమారు మిక్సీ పట్టి, ఒక ప్లేటులోకి తీసుకోవాలి క్యాలీఫ్లవర్ తరుగును ఉప్పు వేసిన గోరు వెచ్చని నీళ్లలో శుభ్రంగా కడిగి, మంచినీళ్లు జత చేసి, స్టౌ మీద ఉంచి, కొద్దిగా ఉడికించాలి ఒక పాత్రలో సెనగ పిండి, బియ్యప్పిండి, ఉప్పు వేసి బాగా కలపాలి నూనె జత చేసి మరోమారు ఉండలు లేకుండా బాగా కలపాలి

తగినన్ని నీళ్లు జత చేసి బజ్జీల పిండిలా కలుపుకోవాలి మిరప కారం, పచ్చిమిర్చి ం జీలకర్ర మిశ్రమం జత చేసి మరోమారు కలపాలి చివరగా కొత్తిమీర జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి, అరగంటసేపు పక్కన ఉంచాలి స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి˘కలిపి ఉంచుకున్న పిండికి బేకింగ్ సోడా జత చేయాలి

కొద్దిగా ఉడికించుకున్న క్యాలీఫ్లవర్ ముక్కలను బొండాల మాదిరిగా పిండిలో ముంచుతూ నూనెలో వేయాలి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి సాస్, కెచప్, చట్నీలతో సర్వ్ చేయాలి.(నూనెలో వేయించినవి తిన్న తరవాత మజ్జిగ తాగితే మంచిది. నూనె పదార్థాలకు మజ్జిగ విరుగుడుగా పనిచేస్తుంది)

**గోబీ మంచూరియా :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1బీ మైదా పిండి – కప్పుబీ కార్న్ ఫ్లోర్ – కప్పుబీ పచ్చి మిర్చి – 6బీ అల్లం తురుము – టీ స్పూనుబీ వెల్లుల్లి ముద్ద – టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ ఉల్లి తరుగు – కప్పుబీ ఉడికించిన బఠాణీ – కప్పుబీ సోయా సాస్ – టీ స్పూనుబీ అజినమోటో– అర టీ స్పూనుబీ నూనె– డీప్ ఫ్రైకి సరిపడాబీ ఉల్లికాడల తరుగు – పావు కప్పు.

**తయారీ:** ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా నీళ్లతో కడిగి చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా ఉడికించాలి మిక్సీలో



పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి వేసి మెత్తగా చేయాలి

పెద్ద పాత్రలో క్యాలీ ఫ్లవర్ తరుగు, అల్లం వెల్లుల్లి పచ్చిమిర్చి ముద్ద, ఉడికించిన బఠాణీ, ఉల్లి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి

కార్న్‌ఫ్లోర్, మైదా పిండి వేసి పకోడీల పిండిలా కలపాలి (నీళ్లు పోయకూడదు)

బాణలిలో నూనె కాగాక క్యాలీఫ్లవర్ మిశ్రమాన్ని చిన్న చిన్న మంచూరియాలుగా వేసి దోరగా వేయించి కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి వేరొక బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము, పచ్చి మిర్చి తరుగు, ఉల్లి కాడల తరుగు వేసి వేయించాలి తయారైన మంచూరియాలను వేసి అన్నీ కలిసేలా కలుపుతుండాలి

చిన్న గిన్నెలో కొద్దిగా కార్న్‌ఫ్లోర్, తగినన్ని నీళ్లు వేసి పల్చగా పిండి కలిపి, బాణలిలోని మంచూరియాల మీద వేసి కలపాలి సోయాసాస్, అజినమోటో వేసి మరోమారు కలిపి రెండు నిమిషాలలో దింపేసి, టొమాటో సాస్‌తో సర్వ్‌చేయాలి.

# భారాస కార్యకర్తలకు అండగా ఉంటాం : బండారి లక్ష్మారెడ్డి



కాప్రా (ప్రశ్న న్యూస్) మీర్ పేట్,హెచ్ బి కాలనీ డివిజన్ లో తెలంగాణ ఉద్యమకారుడు కత్తుల రాజకుమార్ కూతురు వివాహం ఇటీవల జరిగింది.వారి ఇంటికి వెళ్లి చాయ్ పే ములాఖాత్ కార్యక్రమంలో పాల్గొని వారికి ఫర్నిచర్ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారాస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బహూకరించిన ఎంబిసి మాజీ చైర్మెన్ తాదూరి శ్రీనివాస్ ఈ సందర్బంగా తాదూరి శ్రీనివాస్ మాట్లాడుతూ చాయ్ పే ములాఖాత్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉంది అని వారి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ ,మాజీ కార్పొరేటర్,డివిజన్ భారాస పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ అభివృద్ధి కోసం



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణ యూనివర్సిటీ లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రాజర్షి సాహూ మహారాజ్ జులై 26 జయంతిని పురస్కరించుకొని రిజర్వేషన్ డే జరుపుకోవడం జరిగింది బ్రిటిష్ కాలంలోనే కొల్లాపూర్ సామ్రాజ్యాన్ని అధిపతిగా వ్యవహరించి సమన్యాయం సామాజిక న్యాయం సమాన అవకాశాలు అన్ని వర్గాల అభివృద్ధి ఉచిత నిర్బంధ విద్య బడుగు బలహీన వర్గాలకు 50% పైగా రిజర్వేషన్లు అమలుపరిచి బడుగు బలహీన వర్గాలకు ఆశ జ్యోతిగా నిలిచాడు ఇప్పటి ప్రభుత్వాలు పార్టీలు నాయకులు సమసమాజ అభివృద్ధి కోసం ఇతని ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. సూర్య. సాయిబాబా సాయి పవన్. మల్లేష్, శ్రీనివాస్, రాఘవేంద్ర, మహేష్ పాల్గొనడం జరిగింది.

# ప్రజల అప్రమత్తంగా ఉండాలి : శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి



శంషాబాద్, ( ప్రశ్న న్యూస్) ప్రజలు వర్షాలు వాగులు వంకలు ప్రమాదాల నుంచి అప్రమత్తంగా ఉండవలెనని శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన శంషాబాద్ మండలం కేపీ దొడ్డి పరిధిలోని ఈ సి వాగు పరివాహ ప్రాంతాలను పరిశీలించారు. పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగు ప్రమాదకరంగా నీరు పారుతున్నందున సమీప గ్రామాల ప్రజలు చేపలు పట్టడానికి కానీ, ఇతర పనుల మీద గాని వాగులు దాటడానికి వెళ్లవద్దని సూచించారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా నిలబడాలని, ఉరుముల మెరుపుల సమయంలో పిడుగులు పడుతున్న ప్రమాదకర పరిస్థితులలో జాగ్రత్తలు పాటించాలని వివరించారు. అత్యవసరమైనప్పుడే బయటకు రావాలని తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో 100 శాతం ప్రసవాలు జరిగేలా చూస్తే భ్రూణ హత్యలు ఉండవు

**జిల్లా వైద్యాధికారి అనుమతులు లేకుండా ఆసుపత్రులను నిర్వహిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

**కనీసం ముగ్గురు స్పెషలిస్ట్ డాక్టర్ లు ఉంటేనే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పేరు పెట్టుకోవాలి**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) ప్రభుత్వ ఆసుపత్రులలో వంద శాతం ప్రసవాలు జరిగేలా చూస్తే భ్రూణ హత్యలు అనేవే ఉండవనీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎ సుమన్ మోహన్ రావు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో జిల్లా విద్యాధికారి అధ్యక్షతన పి సి, పి ఎం డి టి యాక్ట్ జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎ సుమన్ మోహన్ రావు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో కనీసం 80 శాతం సంస్థాగత ప్రసవాల సంఖ్యను పెంచేందుకు జిల్లా కలెక్టర్ " మిషన్ 80 " కి శ్రీకారం చుట్టారనీ అన్నారు. మిషన్ 80 లక్ష్య సాధనకు క్షేత్రస్థాయిలో వైద్యారోగ్య శాఖ మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది కృషి చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లాలో భ్రూణ హత్యలు జరగకుండా చూసేందుకు గట్టి నిఘా పెట్టామని అన్నారు. ఎవరైనా భ్రూణ హత్యల కు పాల్పడినా, లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు తెలిసినా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 105 ఆసుపత్రులు, 25 సి టి సి కేంద్రాలను తనిఖీ చేశామన్నారు. కనీసం 3 స్పెషలిస్ట్ డాక్టర్ లు ఉంటేనే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అని పెట్టుకోవాలని అన్నారు. ఫర్మ్ పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేస్తామని స్పష్టం చేశారు.ఉక్రెయిన్ లో ఎండీ చేసిన ఇక్కడ ఎంబీబీఎస్ తో సమానం అని పేర్కొన్న జిల్లా వైద్యాధికారి ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు తమ విద్యార్హతలు ప్రజలకు తెలిసేలా ఆసుపత్రులలో నేమ్ బోర్డ్ ను ప్రదర్శించాలని చెప్పారు.ఈ సందర్భంగా భ్రూణ హత్యలు, లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా చూసేందుకు సభ్యులు జిల్లా వైద్యాధికారి సలహాలు, సూచనలను తెలియజేశారు. సమావేశంలో పి సి, పి ఎన్ డి టి యాక్ట్ జిల్లా అడ్వైజరీ కమిటీ మెంబర్ లు జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రజిత, ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ మహేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, డాక్టర్ శోభారాణి, చింతోజు భాస్కర్, రామానుజమ్మ, బాలయ్య లు తదితరులు పాల్గొన్నారు.

# అత్య ఆధునికమైన ఫ్యాకో మిషన్ ద్వారా 15 మందికి మోతే బిందు (కంటి) ఆపరేషన్లు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి పరీక్షలు,ఆపరేషన్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అత్య ఆధునికమైన ఫ్యాకో మిషన్ నిజామాబాద్ జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుదర్శనం ఆదేశాల మేరకు ధర్పల్లి లో 35 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 15 మందికి మోతే బిందు ఆపరేషన్లకు కొరకు నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తరపున నేడు నూతనంగా ప్రవేశపెట్టిన అంబులెన్స్ బస్సుని సద్వినియోగం చేసుకోవడం జరిగిందని ధర్పల్లి సి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్



డాక్టర్ రఘువీర్ గౌడ్ తెలిపారు.అలాగే గురువారం సిరికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నాడు ఇందల్వాయి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ల శిబిరం నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ తమ ఆధార్ కార్డు తీసుకొని రాగలరని ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆప్తమిక్ అధికారి హరినాథ్ నెహ్రూ కోరారు.ఈ కార్యక్రమంలో పద్మ,జయ,వాజిద్,కలీం తదితరులు పాల్గొన్నారు.

# వీ ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో కుంభవృష్టి వర్షానికి పూడిక తీసివేత



వెంకటాపురం (ప్రశ్న న్యూస్ ) ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం వీ ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం సాయంత్రం నుండి బుధవారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో స్థానిక ప్రజలు అధికార ప్రతినిధి దామోదర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటరమణకు తెలియజేస్తూ భారీ వర్షానికి నిలువ నిలిచిన నీటి సమస్యను పరిష్కరించేటట్లు చూడాలని సూచించారు. సెక్రటరీ వెంటనే స్పందించి స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్ పూనెం శ్రీదేవి మరియు స్థానిక జెడ్పిటిసి పాయం రమణ దృష్టికి తీసుకెళ్లి వారి సూచన మేరకు జెసిపి సహాయంతో చిన్న తూములను తొలగించి నిల్వ నిలిచినా నీరు యధావిధిగా పోయేటట్లుగా ఇండ్ల ముందు కాలువల్లోపూడిక తీయించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాయం రమణ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి దర్ర.దామోదర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటరమణ, వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు, దర్ర సతీష్, పూనెం వెంకటేశ్వర్లు, పోతురాజు, రాంప్రద్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



చర్లపల్లి (ప్రశ్నన్యూస్) ఉప్పల్ నియోజకవర్గంలోని చర్లపల్లి డివిజన్ ఇంద్ర గృహకల్ప కాలనీ, లక్ష్మీ నగర్ ,డీసీ కాలనీలోని టిడిపి, కాంగ్రెస్ బిజెపికి చెందిన నాయకులు భారీ సంఖ్యలో గులాబీ గూటిలో చేరారు.వీరికి కండువా కప్పి భారత రాష్ట్ర సమితి లోకి ఆహ్వానించిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి.ఈ సందర్భంగా బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని.

రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా బీ.ఆర్.ఎస్ పార్టీకి ప్రజల మద్దతు భారీ స్థాయిలో ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, ఇంద్ర గృహకల్ప కాలనీకి చెందిన ప్రభు గౌడ్, ముత్యాలు,నజీర్ బాయ్,వెంకట్ రెడ్డి,సత్యమ్మ, లలిత,శ్యాం ప్రసాద్, పి మహేష్, బి పరుశురాం యాదవ్, వి కృష్ణ, జె సత్తయ్య, ఏ రాజయ్య, కే యాకయ్య, ఎస్.కె సమీనా, ఎస్ ప్రవీణ్, జి యాదగిరి, ఆర్ అశోక్, పి కృష్ణ, శివకృష్ణ బాలరాజు,కే రమేష్, బి నర్సింగరావు, సిహెచ్ రామ్ రెడ్డి, ఎండి రాజ్ మహమ్మద్, కే మోహన్, సాంబయ్య,నాగరాజు, పి రంగారావు, ఎలేందర్ ధర్మారావు, జి రాజు, కే లక్ష్మణ్, లక్ష్మీ నగర్ కాలనీ మరియు డీసీ కాలనీ కి చెందిన లక్ష్మీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శివ చరణ్,వినోద,వై భాగ్యలక్ష్మి, శ్రీ వాణి, పి విజయ్ కుమార్, మహమ్మద్ పాషా,అశోక్ గౌడ్,నరేష్,మహేష్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం తప్పదు

**వచ్చే నెలలో పార్లమెంట్ ముట్టడికి సిద్ధం**

**రేషన్ డీలర్ల సంఘం జాతీయ అధ్యక్షుడు కాచం కృష్ణ మూర్తి గుప్త**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రేషన్ డీలర్ల సమస్యను పరిష్కరించాలంటూ ఢిల్లీలోని టాల్కటోర స్టేడియంలో జాతీయ స్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి రేషన్ డీలర్లు హాజరయ్యారు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (%ూణూ% )పై చర్చించిన రేషన్ డీలర్లు పలు తీర్మానాలు చేశారు.ముఖ్యంగా వన్ నేషన్... వన్ రేషన్.. వన్ కమిషన్ విధానాన్ని అమలు చేయాలంటూ కేంద్రమంత్రి పీయూష్ గోయల్ని కలిసి విజ్ఞప్తి చేశామని కొన్ని రాష్ట్రాల్లో 200 రూపాయల వరకు కమిషన్ ఇస్తుండగా తెలుగు రాష్ట్రాల్లో మాత్రం అతి తక్కువ కమిషన్ లభిస్తోందని రేషన్ డీలర్లు వాపోతున్నారు.కనీస ఆదాయం లేనిదే తాము కుటుంబాలు పోషించే పరిస్థితి లేదని వారు అంటున్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు.లేదంటే వచ్చే పార్లమెంటు సమావేశాల వరకు జాతీయస్థాయిలో ఆందోళన చేపడతామని రామ్ లీలా మైదానంలో పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టి పార్లమెంటు ముట్టడిస్తామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల జాతీయ సలహాదారు ఎంపీ సౌగత్ రాయ్, జాతీయ అధ్యక్షులు కాచం కృష్ణమూర్తి గుప్త,జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వేంభర్ బసు తో పాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు.

# అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లొద్దు

## : కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) జిల్లాలో నిరంతరం కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప బయటికి వెళ్లవద్దని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. జిల్లాలో వారం రోజులుగా కురుస్తున్న విస్తారమైన వర్షాల నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ లు, ఆర్ డి ఓ లు, అన్నీ ప్రభుత్వ జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ రెవెన్యూ , పోలీస్ , పురపాలక , ఇరిగేషన్ , పంచాయితీ రాజ్ , వైద్యఆరోగ్య క్షేత అధికారులతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రానున్న మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సంబంధిత ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక సురక్షిత చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే నిండిన చెరువులు, కుంటల పరిస్తితి ని కనిపెట్టుకుని ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా రోడ్లు దెబ్బతింటే వెంటనే పునరుద్ధరించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను ప్రతి పదిరోజులకు ఒకసారి తప్పకుండా శుభ్రం చేయాలని, సీజనల్ , కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్నీ చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం , శుక్రవారం డ్రై డే చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా, అన్ని విధాల కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు మానేరు, మూలవాగు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎగువ మానేరు ప్రాజెక్టు, నిమ్మపల్లి ప్రాజెక్టు నిండి మత్తడి పోస్తుననందున మానేరు, మూలవాగు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. జలాశయాలు, చెరువులు, వాగుల ,ప్రాజెక్టు ల వద్దకు ఎవరు వెల్లద్దు అని అదేవిధంగా మత్స్యకారులు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదని అన్నారు. మానేరు, మూలవాగు సరిహద్దు గ్రామాల సర్పంచ్ లు, కార్యదర్శులు మానేరు, మూలవాగు వద్దకు ప్రజలు వెళ్ళకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు . హెచ్చరిక ఫ్లెక్సీ లు పెట్టాలన్నారు . ప్రజలందరికీ తెలిసేలా గ్రామాల్లో టామ్ టామ్ చేయించాలన్నారు . గ్రామాలలో పాత ఇండ్లు, గుడిశ లలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కూలిపోయే పరిస్థితిలో ఉంటే వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం అందిస్తే సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామని అన్నారు. ఇప్పటికే ప్రమాదకరంగా వరద నీరు ప్రవహిస్తున్న లో లెవెల్ వంతెనలు ఉన్న వాగుల వద్ద బారి కేడ్లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్ల పై వరద ఉదృతితో రోడ్లు తెగిపోయినా, ఉదృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా,ప్రజలు వెంటనే స్థానిక రెవెన్యూ , పోలీస్ అధికారుల కు సమాచారం అందించాలన్నారు. కంట్రోల్ రూం ఫిర్యాదులు, వినతుల పై వెంటనే స్పందించాలి.వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫిర్యాదులు, వినతుల పై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం, సమాచారం అందించేందుకు ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 9398684240 సంప్రదించాలన్నారు. 24/7 గంటలు ఈ కంట్రోల్ రూం పని చేస్తుందన్నారు.

### అధికారులు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్లొద్దు..

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి, జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు జిల్లా, క్షేత్ర అధికారులు



అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిస్థితి మెరుగు పడేవరకు చెరువుల, వాగుల వద్ద చేపలు పట్టడానికి, స్నానాలకు అనుమతించవద్దని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు ముగిసే వరకూ స్థానికంగానే అందుబాటులో ఉంటూ వర్ష పరిస్థితిని కనిపెట్టుకొని ఉండాలన్నారు.

### కాచి వడబోసిన నీటినే త్రాగాలి..

వర్షాల నేపథ్యంలో ప్రజలు కాచి వడపోసిన నీటిని తాగాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. తద్వారా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు.

# తెలంగాణకు జీవితం అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్



**మంథని( ప్రశ్న న్యూస్ )** తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సర్ అని మాజీ శాసన సభ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సిరికొండ మధుసుధనాచారి అన్నారు. మంథని పట్టణంలోని బొక్కలవాగు వంతెనపై పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొపెసర్ జయశంకర్ సర్ విగ్రహాన్ని పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్మన్‌లు పుట్ట మధూకర్, జక్కు శ్రీహర్షిణీ రాకేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని ఎస్ఎల్బీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది జయశంకర్ సర్ అని వివరించారు. తనకు జయశంకర్ సర్ గురువు అని, చిన్న తనం నుంచే ఆయనతో అనుబంధం ఉందన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత జయశంకర్ సర్ మార్గనిర్దేశంలోనే ముందుకు సాగానన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వెన్నంటి ఉంటూ గొప్పగా ఆలోచన చేస్తూ సీఎం కేసీఆర్‌ను ముందుకు నడిపించారని అన్నారు. అయితే జయశంకర్ సర్ చిన్నతనం నుంచే ప్రత్యేక రాష్ట్రం కోసం ఆరాటపడేవారని, 17ఏండ్ల వయస్సులోనే తెలంగాణకు జరిగే అన్యాయాల గురించి, తెలంగాణ భవిష్యత్ గురించి ఆలోచన చేసిన గొప్ప మేధావి అని కొనియాడారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత 1952–53లో ఆంధ్రప్రదేశ్, ఆంధ్ర, తెలంగాణ వేర్వేరుగా ఉండేవని, ఆనాడు ఆంధ్ర రాష్ట్రం మద్రాస్ రాష్ట్రంలో ఉండేదని, మనం నిజాం సర్కార్‌లోని హైదరాబాద్ రాష్ట్రంలో ఉండేవాళ్లమని చెప్పారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రాగా 1948లో హైదరాబాద్ రాష్ట్రానికి స్వాతంత్య్రం వచ్చిందన్నారు. అటుతర్వాత మద్రాసీలకు ఆంధ్రులకు జరిగిన వివాదంతో ఆంధ్రా వేరైందని, ఈ క్రమంలో తెలంగాణ ఆంధ్ర కలుపాలని ప్రతిపాదన వచ్చిందని, ఆనాడు జయశంకర్ సర్‌తో పాటు కొందరు విద్యార్థి నాయకులు ప్రతిఘటించారని తెలిపారు. అటుతర్వాత 2009లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం ఉధృతంగా నడుస్తున్న క్రమంలో అప్పటి సమైఖ్యాంధ్ర ముఖ్యమంత్రి ఉద్యమాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేశారని ఆయన గుర్తు చేశారు. అలాంటి సంఘటనలు చూసిన తాను జయశంకర్ సర్ వద్దకు వెళ్లి ఎందుకు తెలంగాణ ఉద్యమాన్ని ఎత్తుకున్నారని , అసలు తెలంగాణ వస్తదా రాదా అని అడిగినట్లు చెప్పారు. 17 ఏండ్ల వయస్సులో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారని, మద్రాసోళ్లు ఇంగ్లీసోళ్ల పాలనలో 200ఏండ్లు ఉన్నారని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం ఉండేదని, ప్రపంచంలో ఎక్కడ సంపద ఉందో వాళ్లకు తెలుసని, ఎలా దోచుకుపోవాలో వాళ్లకు పూర్తిగా తెలుసునని, 200ఏండ్లు వాళ్ల పాలనలో ఉన్న ఆంధ్రోళ్లకు దోచుకోవడం అలవాటుగా మారుతుందని చెప్పారని, తెలంగాణ ప్రజలు నిజాం పాలనలో ఉన్నం ఇక్కడ విద్యలేదు, అమాయకత్వం ఉందని, దోచుకోవడం తెలియదని, దోచుకునే వాడితో కలిసి దోపిడికి గురవుతామని ఆనాడు చెప్పినట్లుగానే జరుగుతోందని ఆయన వివరించారని తెలిపారు. 17ఏండ్ల వయస్సులోనే జయశంకర్ సర్‌గొప్పగా ఆలోచన చేశారని, ఈ ప్రాంత ప్రజలు ఎందుకు ఆలోచన చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. మంథని ఎమ్మెల్యేగా గెలిచిన పుట్ట మధూకర్ తన నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంత ఆరాటపడ్డాడో తనకు తెలుసునని, ఆనాడు తాను శాసనసభ అధిపతిగా ఉండి ఎంతో అభివృద్ధి చేశానో పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి అంత అభివృద్ధి చేశారని, తనతో అభివృద్ధిలో పోటీపడ్డ గొప్ప నాయకుడు పుట్ట మధూకర్ అని కొనియాడారు. మంథని నియోజకవర్గ ప్రజలు అనేక ఏండ్లుగా పడుతున్న ఇబ్బందులను చూసి వారిలో చైతన్యం తీసుకురావాలని ఆలోచన చేయడం గొప్ప విషయమన్నారు. ఒక నాయకుడికి నాలుగు లక్షణాలు ఉండాలని, తన నియోజకవర్గాన్ని అభివృద్ధిచేయాలనే తపన, నియోజకవర్గంపై అవగాహన, పనిచేస్తాననే ఆత్మ విశ్వాసం, కార్యాచరణ అనే లక్షణాలు ఉండాలని అలాంటి లక్షణాలు పుట్ట మధూకర్‌లో ఉన్నాయని ఆయన వివరించారు. మన కోసం మన భవిష్యత్ తరాల కోసం త్యాగాలు చేసిన 23మంది మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి వారి చరిత్రను చాటి చెప్పడం అభినందనీయమని, ప్రజలు సైతం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. పుట్ట మధూకర్ ఎవరి కోసం ఆరాటపడుతున్నాడో, ఆయన ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణ కోసం తన జీవితాన్నిఅంకితం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సర్ విగ్రహన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం అదృష్టంగా బావిస్తున్నానని, తనకు ఈ అవకాశం కల్పించిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### చైతన్యం లేకనే 40ఏండ్లు ఒకే కుటుంబం పాలిస్తోంది...పుట్ట మధూకర్, జెడ్పీ చైర్మన్

అట్టడుగు వర్గాల్లో చైతన్యం లేదని గ్రహించిన ఎమ్మెల్యే కుటుంబం 40ఏండ్లుగా అధికారంలో ఉంటూ పరిపాలన చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సర్ విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఎస్ఎల్బీ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కరీంనగర్‌లో జరిగిన బీసీ గర్జనలో పాల్గొన్న మంథని ఎమ్మెల్యే బీసీలకు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏమీ చేస్తలేదని మాట్లాడిని తీరు విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌పార్టీ బీసీలకు ఏం చేస్తలేదని మాట్లాడుతుంటే బీసీలే వినడం ఎంత వరకు సమంజమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ఒక బీసీ బిడ్డకు శాసనసభ స్పీకర్ పదవి, మరొ బీసీ బిడ్డకు ఎమ్మెల్యే పదవులు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. 40ఏండ్లు అధికారంలో ఉన్న దుద్దిళ్ల కుటుంబం ఏనాడు బీసీ వర్గాలకు ఏమీ చేయలేదని, ఒక్క జిల్లా స్థాయిలో పదవి ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. అట్టడుగు వర్గాల్లో చైతన్యం తీసుకురావాలనే ఆలోచన చేశామని, ఆనాడు అట్టడుగు వర్గాల కోసం జీవితాలు, ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుల చరిత్రను తెలుసుకుంటేనే ప్రజల్లో చైతన్యం వస్తుందని వారి విగ్రహాలను నెలకొల్పుతు వారి చరిత్రను చాటి చెబుతున్నామని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన ధన్వాడలో ఏం అభివృద్ధి చేశావని, ఎంత మందికి ఇండ్లు కట్టించావని భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పకుండా 40ఏండ్ల క్రితం శ్రీపాదరావు తల్లి ప్రజలకు సల్ల పోసందని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తాము అమెరికా పోయాం ఆనందపడాలని, తమ కుటుంబం మంచిగుందని సంతోషపడాలని అయ్యగారు చెప్పుతున్నారే కానీ ఏ ఒక్క పేద కుటుంబానికి చెంచడు నీళ్లు పోసిన పాపాన పోలేదన్నారు. 60శాతం బీసీలు, 20శాతం ఉన్న ఎస్సీలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, మూడు ఓట్లు ఉన్న ఒక్క కుటుంబం 40ఏండ్లుగా మన ఓట్లతో అధికారంలో ఉంటున్నారని, ఇదే మనలో చైతన్యం లేకపోవడమే కారణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ చేయలేదని చెబుతున్న ఎమ్మెల్యే వాళ్ల ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశాడో చెప్పడం లేదన్నారు. సబ్బండ వర్గాలను గుర్తిస్తూ వారి సంక్షేమం కోసమే సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రొఫెసర్ జయశంకర్ సర్ స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు. ప్రపంచ చరిత్రలోనే ఒక్క రక్తం చుక్క కింద పడకుండా, లాఠీ చార్జీలు జరుగకుండా ప్రశాంతవాతారణంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడంలో జయశంకర్ సర్ పాత్ర కీలకమైందని, ఆనాడు సీఎం కేసీఆర్ వెనకుండి ఉద్యమాన్ని ముందుకు నడిపించిన గొప్ప మేధావి జయశంకర్ సర్ అని కొనియాడారు.ఏ జన్మలో తాను చేసుకున్న పుణ్యమో కానీ ఈనాడు జయశంకర్ సర్ విగ్రహాన్ని నెలకొల్పే అవకాశం తనకు వచ్చిందన్నారు. 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చడంలో జయశంకర్ సర్ పాత్ర మరువలేనిదని ఆయన కొనియాడారు. అయితే మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, మహనీయుల స్ఫూర్తితోనే వెలుగులు వస్తాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.య చరిత్ర తెలుసుకోక పోతే ఇంకా బానిసలుగానే మిగిలిపోతామని ఆయన స్పష్టం చేశారు.

కాగా మహనీయులను ఒక్క కులానికే పరిమితం చేయవద్దని, మహనీయులు ఆనాడు మన అందరి కోసం పోరాటం చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సర్వాయి సర్ధార్ పాపన్న, జ్యోతిరావుపూలే, సావిత్రీబాయి పూలే, చాకలి ఐలమ్మలు ఎవరి కోసం పోరాటం చేశారని ఆలోచన చేయాలన్నారు. మనలో చైతన్యం లేకపోవడంతోనే కాంగ్రెస్‌పార్టీ విభజించి పాలిస్తోందని, మాయమాటలతో మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకుంటోదని ఆయన తెలిపారు. ఆనాడే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన చేసి మంచి నాయకుడిని ఎంచుకునేందుకు సీక్రెట్ ఓటు ఇచ్చాడని, ఆ సీక్రెట్ ఓటును సక్రమంగా వినియోగించుకోక పోవడం మూలంగానే ఈనాడు అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును వినియోగించుకునే సమయంలో ఆలోచన చేయాలని, మన కోసం పనిచేసే మంచి నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసమే తన ఆరాటం, పోరాటం,తపన ఉంటుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## 28న జరిగే పోస్ట్ కార్డు ఉద్యమాన్ని

# విజయవంతం చేయండి

**- టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తనదైన ముద్ర వేసుకున్న జర్నలిస్టులకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు సీఎం కేసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కుత్బుల్లాపూర్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ అనేక సందర్భాలలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకపోవడం దురదృష్టకరమని, నిత్యం వార్తల సేకరణలో భాగంగా తమ ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా ఉదయం నుండి రాత్రి వరకు కష్టపడే జర్నలిస్టుల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం చిన్న చూపు చూడడం సరికాదన్నారు. జేహెచ్ఎస్ ద్వారా వైద్య పరీక్షలు అందించాల్సిన ప్రభుత్వం ఆ పథకం నుండి జర్నలిస్టులను వేరు చేస్తుందని, ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో వ్యవహరిస్తున్న ఉదాసీన వైఖరిని ప్రతి జర్నలిస్టు ఖండించాల్సిన అవసరం చాలా ఉందన్నారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంలో సీఎం ఇచ్చిన మాటను మరోసారి గుర్తు చేసే విధంగా టియుడబ్ల్యూజే -(ఐజేయు) పోస్ట్ కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ మేరకు రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గాలు, మండలాల వారీగా పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఈ నెల 28వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఐడిపిఎల్ కాలనీలోని పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టడం జరుగుతుందన్నారు. కావున కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులు తమ వానిని పోస్ట్ కార్డు ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వినిపించేందుకు ఉదయం 10 గంటలకు ఐడీపీఎల్ పోస్ట్ ఆఫీస్ వద్దకు చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బియ్యం పంపిణీ చేసిన నగర డిప్యూటీ మెయర్ నడిపల్లి అభిషేక రావు



**పెద్దపల్లి ( ప్రశ్న న్యూస్)** రామగుండం నియోజకవర్గంలో ఎవరికి ఆపద వచ్చినా నేనున్నానంటూ ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు లాగా ప్రజలకు అభయ హస్తం అందిస్తు ప్రజలకు ధైర్యంగా భరోసా రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ నిలుస్తున్నరని రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక రావు అన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు రామగుండం జెన్ కో ప్లాంట్ యాష్ కట్ట తేగి నీట మునిగిన సుభాష్ నగర్,మొయిన్ నగర్ లో 100 కుటుంబాలకు 10 కీలోల చోప్పున బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు మాట్లాడుతూ రామగుండం జేన్ కో యాష్ పాండ్ కట్ట తెగి నీట మునిగిన కాలనీలను మంగళవారం ఎమ్మెల్యే చందర్ పరిశీలించారనీ వెంటనే మున్సిపల్ సిబ్బందిని,రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేయించారన్నారు. ఎమ్మెల్యే అదేశాల మేరకు ఇండ్లలోకి నీరు వచ్చిన 100 కుటుంబాలకు తక్షణ సాయంగా పది కిలోల బియ్యం అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన సహాయసహకారాలు అందించేందుకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తాము బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులంతా సిద్దంగా ఉన్నమని చెప్పారు. ఈ కార్యక్రమం లో నాయకులు శంకర్ గౌడ్ అనంద్ వీరాలాల్ శంకర్ చందు తదితరులు పాల్గొన్నారు.

## సీఫెల్ కాలనీ అధ్యక్షుడు సుభాష్ చొరవతో కల్యాణ్ నగర్ వాసులకి ఊరట



**మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్)** కల్యాణ్ నగర్ గుండా ఐదారు కాలనీలకు వెళ్ళే 11 కె. వి. విద్యుత్ లైన్ పై ఏపుగా పెరిగిన పలు చెట్ల కొమ్మలు పడి పలు నివాసాలకి ప్రమాదకరంగా మారింది. ఏం చెయ్యాలో తెలియని పరిస్థితిలో, కల్యాణ్ నగర్ వాసులు సీఫెల్ కాలని అధ్యక్షుడు సుభాష్ ని సంప్రదించగా స్పందించిన సుభాష్ విద్యుత్ శాక అధికారులతో మాట్లాడి తక్షణం కొమ్మలు తొలగింపజేసారు. తక్షణమే స్పందించిన ఎఈ యాదగిరి, లైన్ మాన్ రాజేందర్, సీఫెల్ కానీ అధ్యక్షుడు సుభాష్ కి కల్యాణ్ నగర్ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

## కృష్ణా నదిలో వరద నీరు

**నందిగామ** తుఫాను కారణంగా మన ప్రాంతం తోపాటు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఉపనదులైన మున్నేరు, వైరా, కట్టలేరులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది... అదేవిధంగా కృష్ణా నదిలో సైతం 73,240 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది... ఈ నేపథ్యంలో నందిగామ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉపనదులు, కృష్ణానది
పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితులలోనూ నీటిలోకి వెళ్ళవద్దు.. అదేవిధంగా వాగులకు కూడా వరద నీరు వస్తోంది. ఈ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశాము... ముఖ్యంగా ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని నందిగామ అధికారులు హెచ్చరించారు.

## ఎల్ బి నగర్ నియోజకవర్గంలో వివిధ ముంపు ప్రాంతాల్లో పర్యటించి జీహెచ్ఎంసీ కమిషనర్





**ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్)** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో బుధవారం ఉదయం 05.00 గంటలకు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, జీ.హెచ్.ఎం.సీ. కమిషనర్ రోనాల్డ్ రోస్ కలిసి గడ్డిఅన్నారం డివిజన, లింగోజిగూడా డివిజన్ లలో పర్యటించారు. ఈ సందర్భంగా వీ.వీ.నగర్ దగ్గర జరుగుతున్న పైపు లైన్ పనులను కమిషనర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 2016 నందు ఇట్టి డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరిగింది అని తెలిపారు. ఇట్టి డ్రైన్స్ దగ్గర చెత్త,చెదారం తట్టడం జరిగింది. దానివల్ల మురుగునీరు కాలనీ నందు పొంగిపొర్లడం జరిగింది అని తెలిపారు. అట్టి డ్రైన్స్ నందు పెద్ద,పెద్ద మొద్దులు, చెద్దర్లు వేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే సరూర్ నగర్ చెరువు వద్ద చెత్తను నివారించేందుకు పెద్ద,పెద్ద గ్రిల్స్ నిర్మించాలని కోరారు. చెరువు నందు మొద్దులు,చెదర్లు,ఇతర వస్తువులు వేయకుండా జీ.హెచ్.ఎం.సీ. సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం లింగోజిగూడా డివిజన్ పరిధిలోని అల్తాఫ్ నగర్ వద్ద జరుగుతున్న డ్రైన్స్ పనులను పరిశీలించారు. ప్రక్కనే ఉన్న బైరామాల్ గూడ చెరువును కూడా సందర్శించడం జరిగింది. సరూర్ నగర్ చెరువు నందు మూడో గేటు ఏర్పాటు చేయడం జరిగిందని, గేటు ఏర్పాటు చేయడం వల్ల ప్రస్తుతం కోదండరాం నగర్,వీ.వీ.నగర్ కాలనీలు ముంపు సమస్యల నుంచి విముక్తి లభించింది అని తెలిపారు. ఇప్పటికే 80% పనులు పూర్తి కావడం జరిగింది అని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి.వాటిని కూడా ప్రణాళిక బద్దంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ వి.వి.నగర్ దగ్గర జరుగుతున్న డ్రైన్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీచేశారు. చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు లేకుండా సహాయక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సరూర్ నగర్ చెరువు నందు మొద్దులు,చెద్దర్లు,ఇతర వస్తువులు వేయకుండా చూసుకోవాలి అని ఆదేశించారు. అల్తాఫ్ నగర్ నందు జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. బైరామల్ గూడ చెరువును కూడా రాబోయే రోజుల్లో అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పంకజ,కమిషనర్లు అరుణ, రవీందర్, మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్, ముద్రబోయిన శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,శ్రీశైలం యాదవ్,వరప్రసాద్ రెడ్డి,ఆనంద్ గౌడ్,వెంకట్ రెడ్డి,నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మాటను కూడా లెక్క చేయరా.?

- **ప్రైవేట్ పాఠశాలల్లో సెలవుల్లో దర్జాగా తరగతులు**
- **విద్యాశాఖ అధికారులు పాఠశాలలపై చర్యలు తీసుకోరా.?**
- **విద్యాశాఖ అధికారులకు పాఠశాలలను తనిఖీ చేసే సమయం లేదా.?**
- **విద్యాశాఖలో బాధ్యతారాహిత్యం గా వ్యవహరిస్తున్న అధికారులు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో వారం రోజులుగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పాఠశాలలకు కాలేజీలకు సెలవులు ప్రకటించిన కొన్ని పాఠశాలలు మాత్రం 9,10 తరగతుల విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారని మరి పాఠశాల ఉన్నతాధికారులకు ఈ విషయం తెలిపిన కూడా ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోవడం లేదంటే పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ డిఓ లకు ఉన్న సంబంధం ఏమిటో ఇట్టే అర్థమవుతుందని సాక్షాత్తు ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రి పాఠశాలలకు సెలవులు ప్రకటించిన కొంతమంది పాఠశాలలు కాలేజీలు నడుపుతున్నారంటే వీరికి ఉన్నత విద్యాశాఖ అధికారుల ఆశీస్సులు ఎంతగానో ఉన్నాయని ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవడం పై అధికారులు ఎందుకు వెనుకంజ వేస్తున్నారని రాజకీయ నాయకులు అండదండలు ఉండడమే వీరికి శ్రీరామరక్షణ? హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పాఠశాల నిర్వహిస్తున్న మరి పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని స్కూల్లో పుస్తకాలు, డ్రెస్సులు, టైలు, బెల్టులు, అమ్ముతున్నారని విద్యాశాఖ అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని పాఠశాలలో తప్పనిసరిగా పుస్తకాలు కొనాలని చెప్పారని ఆ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపిన పట్టించుకోలేదని మరి కారణమేమిటి అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యాబోధన నేర్పే ప్రధానోపాధ్యాయులే లంచాలు ఇచ్చి తప్పులు చేస్తుంటే నేటి బాలలు రేపటి భావితరాలకు సందేశం ఏమి ఇవ్వాలని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కొంతమంది పిల్లలు ప్రభుత్వం పాఠశాలలు సెలవు ప్రకటించిన మా స్కూలు నడుస్తున్నాయని తల్లిదండ్రుల వద్ద ఆవేదన వ్యక్తం చేసిన తల్లిదండ్రులు స్కూల్ ఉపాధ్యాయులను అడిగితే మీ పిల్లవాడికి చదువు చెప్పేది మేమా మీరు అని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని మామూలుగా స్కూల్ ఉండే టైంలో కూడా స్పెషల్ క్లాస్ లని రాత్రులు 10 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారని పిల్లలకు మానసికంగా ఇబ్బందులు కలుగుతున్న పిల్లలు తల్లిదండ్రులు ఉన్నారని మరియు ఉదయం ఐదు గంటల నుంచి తరగతులను మళ్లీ మొదలు పెడతారని ఇలాంటి పాఠశాలలకు ఎంఈఓ, డీఈవో, ఏమైనా ప్రత్యేక అనుమతులు ఇచ్చారా? మరి ప్రభుత్వం సెలవులు ప్రకటించిన విద్యార్థులకు చదువులు చెప్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

## వరద నీరు రోడ్డుపై నిలిచే సమస్యలను పునరావృతం అవ్వకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) గడ్డిఅన్నారం డివిజన్లోని వివేకానందనగర్ కాలనీలో వర్షపు నీరు రోడ్లపై నిలవడంతో కాలనీ వాసులకు కనీసం ఇళ్ల నుండి బయటకు వచ్చే విధంగా కూడా లేకుండా రోడ్లన్నీ పూర్తిగా వర్షపునీలు రోడ్డుపై నిలవడంతో కాలనీ వాసులకి ఇబ్బందికరంగా, ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారిందని సమాచారం అందడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి స్వయంగా కాలనీ సందర్శించి వెంటనే జి.హెచ్.ఎం.సి ఎంటమాలజీ సిబ్బందితో మాట్లాడి వెంటనే స్ప్రే చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్నది వర్షాకాలం కనుక ఈ లోపు మళ్ళీ ఇలాంటి సమస్యలు పునరావృతం అవ్వకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండోమాలజీ అధికారులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనగరం.. చినుకు పడితే నరకం

పోయారు.

### 3132 చెరువులకు మిగిలింది వెయ్యే

హెచ్ఎండీఏ పరిధిలో 3132 చెరువులు, జీహెచ్ఎంసీ చెరువులో పరిధిలో 189 చెరువులు ఉన్నాయి. మొత్తం 3132 చెరువులకు గాను 1000 చెరువులను మాత్రమే లేక్స్ ప్రొటెక్షన్ కమిటీ గుర్తించింది. ఈ వెయ్యి చెరువుల్లోనూ 224 చెరువులకు మాత్రమే కమిటీ నోటిఫికేషన్ జారీ చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలోని 189 చెరువుల్లో 50 చెరువుల ఎఫ్టీఎల్‌ను కమిటీ గుర్తించింది. సిటీ వ్యాప్తంగా చాలా చెరువుల ఎఫ్టీఎల్ పరిధిలో భారీ బిల్డింగ్‌లు వెలుస్తున్నాయి. ప్రైవేట్ సంస్థలు, వ్యక్తుల ఆక్రమణలపైనా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

### కాలువలు కనుమరుగు

నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో చెరువులలోకి వరద నీటిని తీసుకొచ్చే ఫీడర్ ఛానళ్లు దెబ్బతిన్నాయి. చుట్టుపక్కల నిర్మాణాలు, నివాసాల నుంచి మురుగు నీటి ప్రవాహం మాత్రమే చెరువుల్లోకి ప్రవహిస్తోంది. దుర్గం చెరువు చుట్టూ పెద్దఎత్తున బహుళ అంతస్తుల నిర్మాణాలు వెలిశాయి. వీటి నుంచి వెలువడుతున్న వ్యర్థాలు చెరువులోకి వదులుతున్నారు. భారీ వర్షాలు పడినప్పుడు చెరువు నిండిపోయి మురుగు నీరు రోడ్లపైకి వచ్చి నిలుస్తోంది. చెరువుల అభివృద్ధి పేరిట జీహెచ్ఎంసీ చేపడుతున్న పనులు కూడా లేక్స్ మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. చెరువుల్లోకి నీటి ప్రవాహాన్ని పెంచేలా చూడాల్సిన పాలకవర్గాలు చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు నిర్మిస్తున్నాయి.

### నీరు పోయే దారేది.?

జీహెచ్ఎంసీ పరిధిలో దాదాపు వెయ్యి కిలోమీటర్ల విస్తీర్ణంలో మురికి కాలువలు, వర్షపునీటి కాలువలు ఉన్నాయి. వీటిలో 216 మేజర్ నాలాలు, 735 కిలోమీటర్ల విస్తీర్ణంలో పైప్‌లైన్ డ్రెయిన్‌లు, చిన్న సైజు డ్రెయిన్‌లు ఉన్నాయి. ఈ నాలాలు ఎక్కడికక్కడ ఆక్రమణకు గురయ్యాయి. ఫలితంగా నీరు ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడింది. వర్షపు నీరు రోడ్లపైనే నిలిచి ఇబ్బంది కలుగుతోంది. సిటీలో ఆక్రమణకు గురైన నాలాల్లో 840 బాటిల్ నెక్‌లు ఉన్నట్టు గుర్తించారు. వీటిలో 506 చోట్ల విస్తరణ చేపట్టారు.

### సామర్థ్యం తక్కువ

మరోవైపు నగరంలో వర్షపు నీటి డ్రెయిన్ల సామర్థ్యం అవసరానికి సరిపడా లేవు. హైటెక్ సిటీ, పరిసర ప్రాంతాల్లో సెంటీ మీటర్ల వర్షం కురిసినా రోడ్లు చెరువుల్ని తలపిస్తున్నాయి. ఆ ప్రాంతంలో 3 సెంటీమీటర్ల వర్షపు నీటిని తీసుకునే సామర్థ్యం కలిగిన డ్రెయిన్లు ఉన్నాయి. డ్రెయిన్లలో చెత్తా చెదారం పేరుకుపోయింది. ప్రైవేటు సంస్థలు అక్రమంగా కేబుళ్లు ఏర్పాటు చేసుకున్నాయి. ఫలితంగా నీరు వెళ్లలేక రోడ్లపైనే నిలుస్తోంది. హైటెక్ సిటీ ఏరియాలో రియల్ బూమ్‌తో బర్లకుంట, తుమ్మిడికుంట, దుర్గం చెరువు, పటేల్ చెరువు, మల్కం చెరువు, కాజాగూడ చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. చెరువులు విధ్వంసానికి గురి కావడంతో వర్షపు నీరు రోడ్లపైకి ప్రవహిస్తోంది.

### 30 ముంపు ప్రాంతాలు

జీహెచ్ఎంసీ పరిధిలో 30 ముంపు ప్రాంతాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హబ్సీగూడ(మోడర్న్ బేకరి), నాగోల్(ఆదర్శ నగర్ కాలనీ), మలక్‌పేట్ (ఆర్‌యూబీ), యాకుత్‌పురా(ఆర్‌యూబీ), చాంద్రాయణ్‌గుట్ట (వలీ ఫంక్షన్ హాల్), న్యూఅఫ్జల్ నగర్, దత్తాత్రేయ కాలనీ (న్యూ బైటెక్ రోడ్), కరోల్ బాగ్, టోలీ చౌకీ(హెచ్ఎస్ రెసిడెన్సీ), నదీమ్ కాలనీ కల్వర్ట్, జమాలీకుంట ఔట్‌లెట్, బేగంబజార్ పోలీస్ స్టేషన్ ఎదుట, రంగ్ మహల్, లేక్ వ్యూ గెస్ట్ హౌజ్, ఎంఎస్ మక్తా, బల్కంపేట్ ఆర్‌యూబీ, విల్లా మేరీ కాలేజీ ఎదురుగా, షేక్‌పేట్ ఆదిత్య టవర్, షేక్‌పేట్ వివేకానంద నగర్, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 44, మాదాపూర్ నెక్టార్ గార్డెన్, శిల్పారామం బస్టాప్ ముందు, అయ్యప్ప సొసైటీ, మాదాపూర్ హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ దగ్గర, మాదాపూర్ డొమినోస్ రోడ్, నింబోలి అడ్డ, యూనివర్సల్ స్విమ్మింగ్ పూల్ నుంచి షిర్డీనగర్ వరకు, ఒలిఫంట బ్రిడ్జి, కర్బలా మైదాన్ సమీపంలో, రాణీగంజ్ బాంబే హోటల్ ముందు వర్షం పడినా ప్రతిసారి నీరు నిల్వ ఉంటుందని జీహెచ్ఎంసీ స్పష్టంచేసింది. ఈ ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారం చూపలేమని కూడా తేల్చిచెప్పింది.

### సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం

'గొలుసు కట్టు చెరువుల లింక్‌లు తెగ్గొట్టేశారు. రాత్రికి రాతి చెరువులు ఇండ్ల జాగాలైనయ్. ఇప్పుడు భారీ వానలకు హైదరాబాద్ లాంటి మహానగరమే మునుగుతోంది. చెరువుల కబ్జాలు అడ్డుకొని ఉంటే రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉండేవి కావు. ఇప్పటికైనా కండ్లు తెరవండి. రాష్ట్రంలోని చెరువుల కబ్జాలు తొలగించే చర్యలు తీసుకోండి. కఠినంగా ఉండాలి. కొరడా ఝుళిపించాలి. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు ఇప్పుడైనా కోఆర్డినేషన్‌తో పనిచేయాలి. అవసరమైతే పోలీసుల్ని వెంటబెట్టుకొని వెళ్లండి. చెరువుల రక్షణకు నడుంబిగించండి. చెరువులకు నీళ్లు ఇచ్చే క్యాచ్‌మెంట్ ఏరియాలు, కాలువలు, నాలాలు, కల్వర్టుల రక్షణకు చర్యలు చేపట్టాలి. వాటిపై ఆక్రమణల్ని చట్ట ప్రకారం తొలగించండి' అని రాష్ట్ర సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

### అన్ని దిశలకూ వరద

హైదరాబాద్ డెక్కన్ రీజియన్‌లో ఉంది. ఇక్కడ వాటర్ ఒకే డైరెక్షన్‌లో రాదు. అన్ని డైరెక్షన్స్‌లో ఫ్లో అవుతుంది. అందువల్లే 1908 లో మూసీ ఫ్లడ్స్ వచ్చాయి. హైదరాబాద్ లో అప్పట్లో కురిసిన భారీ వర్షాలకు15 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. 80 వేల మంది రోడ్డున పడ్డారు. అప్పుడు వరదలు వచ్చినా తట్టుకునేలా ఓ మంచి డ్రైనేజీ సిస్టంతో కూడిన ప్లాన్ గీయమని మోక్షగుండం విశ్వేశ్వరయ్యను అడిగారు. ఆయన గీసిన ప్లాన్ ప్రకారం రెండు రిజర్వాయర్లను కట్టించారు. అవి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ రిజర్వాయర్లు. 2000 సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు హైదరాబాద్ మళ్లీ మునిగింది. కాకపోతే ఒకప్పుడంత కాదు. ప్రాణనష్టం తగ్గింది. కానీ 2020లో ఇంత టెక్నాలజీ ఉన్న సమయంలో ఈ మహానగరం వరదలు వస్తే ఎందుకు మునిగిపోయిందంటే చెరులు ఆక్రమణలే కారణం.

### హుస్సేన్‌సాగర్ పక్కనే ఉన్నా.. సెక్రటేరియేట్‌కు వరద

ఇక ఇటీవల ప్రారంభించిన నూతన సెక్రటేరియేట్ కూడా నాలుగు రోజుల వర్షానికి స్విమ్మింగ్ పూల్‌ను తలపిస్తోంది. సుమారు రూ.900 కోట్లతో నిర్మించిన కొత్త సచివాలయానికి పటిష్టమైన డ్రైనేజీ సిస్టం లేకపోవడంతో భారీ వర్షాలకు నీరంతా నిలిచిపోతోంది. పక్కనే హుస్సేన్‌సాగర్ ఉన్నా డ్రెయినేజీ నిర్మాణం లేని కారణంగానే వర్షపు నీరు బయటకు వెళ్లడం లేదని తెలుస్తోంది. బవనంపైన కూడా భారీగా నీరు నిలిచి ఉంటుంది. భవనం అడుగున వాన నీటిని ఒడిసిపట్టేలా రిజర్వాయర్లు నిర్మించామని అధికారులు తెలిపారు. కానీ, ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే భారీ వర్షాలు కురిస్తే అవి ఏ మూలకు సరిపోవని తేలిపోయింది. నిర్మాణంలో వైఫల్యాలు. అంచనాల్లో తప్పిదాలు వర్షాలకు బయటపడుతున్నాయి. సెక్రటేరియేట్ నుంచి సాగర్‌లోకి డ్రెయినేజీ నిర్మించి ఉంటే వర్షం నీరంతా వెళ్లిపోయేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# బాహుబలిలో కుంతల రాజ్యం..
# జగన్ పాలనలో గుంతల రాజ్యం

చూశామని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో గుంతల రాజ్యం చూస్తున్నామని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఒంగోలులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ.. నాలుగేళ్ల పాలనలో జగనన్న ఒక్క గుంత కూడా పూడ్చలేకపోతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలన చేయడం తెలియదని లోకేష్ అన్నారు. ఆయనొక అద్భుతమైన కటింగ్, ఫిటింగ్ మాస్టర్ అని పేర్కొన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి దగ్గర రెండు బటన్లు ఉంటాయని చెప్పారు. బల్లపైన బ్లూ బటన్ ఉంటే, బల్ల కింద రెడ్ బటన్ ఉంటుందని పేర్కొన్నారు. భారత దేశంలో 100 సంక్షేమ పథకాలు కట్ చేసిన ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అని దుయ్యబట్టారు. మహిళలకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదని లోకేష్ దుయ్యబట్టారు.

మహిళల కన్నీరు తుడిచే బాధ్యత తెలుగు దేశం పార్టీ తీసుకుంటుందని చెప్పారు. చంద్రబాబు హయాంలో గ్యాస్ సిలిండర్ ధర 650 రూపాయిలు ఉంటే ఇప్పుడు రెట్టింపయ్యిందని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వం రాగానే ఉచితంగా సిలిండర్ ఇచ్చే పథకం తీసుకొస్తామని చెప్పారు. అలాగే, యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని వెల్లడించారు.
ఇక, రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉందని లోకేష్ చెప్పారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ రెండో స్థానంలో ఉందన్నారు. అలాగే నిధులు, విధులు లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డికి చిన్నచూపు అని అన్నారు. సీఎం జగన్ పేదల పక్షపాతి కాదన్నారు. రైతులకు రుణమాఫీ చేసింది టీడీపీనే అని లోకేష్ అన్నారు. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసింది కూడా టీడీపీనే అని అన్నారు. కానీ, పేద ప్రజలకు సీఎం జగన్మోహన్ రెడ్డి చేసిందేమీ లేదని చెప్పారు. పేద ప్రజలకిచ్చిన 3 లక్షల ఇళ్ల పట్టాలను కూడా వెనక్కి లాక్కున్నారని పేర్కొన్నారు. నాలుగేళ్ల పాలనలో సీఎం జగన్ పూర్తి చేసిన ఇళ్లు కేవలం 9,500 మాత్రమే అని అన్నారు. చంద్రబాబు హయాంలో 3 లక్షల ఇళ్లు పూర్తి చేశామని 3 లక్షల ఇళ్లు కట్టాలంటే జగన్ వంద జన్మలు ఎత్తాలని లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# హైకోర్టుకు ఎమ్మెల్యే వనమా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు ఎన్నిక చెల్లదంటూ మంగళవారం తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. తప్పుడు ఎన్నికల అఫిడవిట్ సమర్పించారంటూ ఆయన ప్రత్యర్థి జలగం వెంకట్రావు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పును వెలువరించింది. అలాగే ఆయనకు రూ. 5 లక్షలు జరిమానా కూడా విధించింది. 2018 డిసెంబర్ 12 నుంచి జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా గుర్తిస్తూ తీర్పునిచ్చింది. హైకోర్టు తీరుప్పై వనమా వెంకటేశ్వరావు ఇవాళ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తన ఎన్నిక చెల్లదంటూ ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టు వెళ్లేందుకు తనకు సమయం కావాలని పిటిషన్‌లో కోరారు. ఈ మేరకు అత్యవసర పిటిషన్‌పై వాదనలు విన్న న్యాయస్థానం మంగళవారం ఇచ్చిన తీర్పును రిజర్వు చేసింది. 2018 ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి కాంగ్రెస్ తరపున వనమా వెంకటేశ్వరావు పోటీ చేసి గెలుపొందారు. ఆయనకు ప్రత్యర్థిగా టీఆర్ఎస్ పార్టీ నుంచి (ఇప్పుడు బీఆర్ఎస్) జలగం వెంకట్రావు పోటీ చేశారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో వనామా కూడా బీఆర్ఎస్ గూటికి చేరారు. ప్రస్తుతం ఇద్దరు నేతలు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. అయితే ఆస్తులను దాచి ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని జలం వెంకట్రావు 2019లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వనమా ఎన్నిక చెల్లదని పిటిషన్ దాఖలు చేశారు. వనమా ఎన్నికను రద్దు చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ జి.రాధారాణి సుదీర్ఘ విచారణ చేపట్టి.. మంగళవారం 84 పేజీలతో కూడిన తీర్పును వెలువరించారు. వనమా ఎన్నికను రద్దు చేస్తూ.. జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా గుర్తించారు. ఈ నేపథ్యంలో వనమా హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తనకు సుప్రీం కోర్టుకు వెళ్లేందుకు సమయం ఇవ్వాలని కోరటంతో బుధవారం ఇచ్చిన తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది.

# సీఎం జగన్ రాయలసీమ ద్రోహి

ఖర్చు చేసిందని చంద్రబాబు చెప్పారు. ఇరిగేషన్ శాఖను వైసీపీ భ్రష్టు పట్టించిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ హయాంలో ప్రత్యేకించి రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ. 12,441 కోట్లు ఖర్చు చేశామని వైసీపీ హయాంలో రూ. 2,011 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని తెలిపారు.తెలుగు గంగకు టీడీపీ రూ. 504 కోట్లు ఖర్చు పెడితే వైసీపీ కేవలం రూ.300 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని చంద్రబాబు తెలిపారు. హంద్రీ – నీవా ప్రాజెక్టు కోసం టీడీపీ రూ. 4 వేల కోట్లకు పైగా ఖర్చు పెడితే సీఎం జగన్ రూ.500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారన్నారు. గొల్లపల్లి ప్రాజెక్టును సైతం పూర్తి చేశామని అందుకే కియా ప్రాజెక్టు వచ్చిందని తెలిపారు. ఇదే సమయంలో రాజకీయ కక్షతో తాను ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పంకు నీరందించ లేదని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వానికి కమీషన్లపైన ఉండే శ్రద్ధ రాయలసీమ ప్రాజెక్టుల మీద లేదని దుయ్యబట్టారు. రాయలసీమకు నీళ్లిస్తే రతనాలసీమగా మారుతుందని బాబు చెప్పుకొచ్చారు.ఇక, రాయలసీమకు గుండెకాయలాంటి ప్రాజెక్టు ముచ్చుమర్రి అని చంద్రబాబు అన్నారు. అలాంటి ప్రాజెక్టును టీడీపీ పూర్తి చేస్తే వైసీపీ కనీసం నిర్వహణ ఖర్చులు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఒక పక్క ప్రాజెక్టులు కట్టకుండా రాయలసీమకు అన్యాయం చేస్తూనే మరోవైపు ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులను రక్షించ లేకపోతున్నారని ధ్వజమెత్తారు. నిర్వహణ సరిగా లేక ఇసుక మాఫియాలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిందని తెలిపారు.ప్రీ – క్లోజర్ చేసిన 102 ప్రాజెక్టులు తిరిగి ప్రారంభిస్తామని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్ల ప్రీ– క్లోజర్ చేసేశారన్నారు. టీడీపీ హయాంలో కూడా కొన్ని ప్రాజెక్టులను ప్రీ– క్లోజర్ చేయమని చెప్పినా తాను అంగీకరించ లేదని గుర్తు చేశారు. లాభం లేకున్నా ప్రాజెక్టులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చామన్నారు. కానీ, ఐదేళ్ల వరకు ప్రాజెక్టులకు టెండర్లు పిలవద్దంటే అవి మూలన పడేయడం కాదా అని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రకటనల ఖర్చులు సలహాదారుల జీతాలతో కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేసే పరిస్థితి ఉందన్నారు. తాను మాట్లాడే దానికి వైసీపీ నేతలు సమాధానం చెప్పుకోలేక తేలు కుట్టిన దొంగల్లా సైలెంట్ అయ్యారని వ్యాఖ్యానించారు. రాయలసీమకు, యువతకు సీఎం జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాయలసీమలో ప్రాంతంలో కులం పేరు చెప్పుకుని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కానీ, రాయలసీమలో ప్రశాంతత తెచ్చింది టీడీపీనే అని అన్నారు. ఏపీలో తుఫానును నివారించలేము కానీ, కరవును నివారించవచ్చని తెలిపారు.

# ఓఆర్ఆర్ టెండర్లపై రేవంత్ న్యాయపోరాటం

హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆర్టీఐకి కమిషనర్లు లేకపోవడంతోనే సమాచారం రావడం లేదంటూ ఆయన పిటిషన్లో పేర్కొన్నారు. రూ.లక్ష కోట్ల విలువైన ఓఆర్ఆర్ని సీఎం కేసీఆర్ కుటుంబం పల్లీ బఠాణీల మాదిరి అమ్ముకుంటుందని రేవంత్ గతంలో ఆరోపించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ఓఆర్ఆర్ లీజ్ పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కొంత కాలంగా సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ఓఆర్ఆర్ లీజులో భారీ స్కామ్ జరిగిందని, ఈ కుంభకోణంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు చేతులు మారాయని రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ ఓఆర్ఆర్ లీజ్ స్కాములో తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సీఎస్ సోమేష్ కుమార్, ఐఏఎస్ అరవింద్ కుమార్ కీలక పాత్రధారులు అంటున్నారు. ఓఆర్ఆర్ లీజ్ స్కామ్ లో విచారణ సంస్థకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడులకు కీలకంగా మారిన ఓఆర్ఆర్ కు ప్రతి సంవత్సరం రూ. 700 నుండి రూ.800 కోట్ల వరకు టోల్ రూపంలోనే వస్తాయని రేవంత్ రెడ్డి చెబుతున్నారు.అయితే రేవంత్ రెడ్డి ఆరోపణలన్నీ తప్పని ఇప్పటికే హెచ్ఎండీఏ ఆయనపై పరువు నష్టం పిటిషన్లు దాఖలు చేసింది. అవి కూడా కోర్టులో ఉన్నాయి. ఈ టెండర్ దక్కించుకునేందుకు నాలుగు కంపెనీలు టెండర్ల కోసం బిడ్లు దాఖలు చేయగా దరఖాస్తుల పరిశీలన తర్వాత ఐఆర్బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ఎల్1గా నిలిచింది. మొత్తం రూ.7,380 కోట్లకు బిడ్ ఖరారు అయింది. ఈ మొత్తం ఒకేసారి ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుంది. లీజు కుదరడంతో ఇక నుండి నిర్వహణ నుండి టోల్ వసూలు వరకు ప్రైవేట్ సంస్థ పరిధిలోకి వెళ్లనున్నాయి. గత సంవత్సర కాలంగా దీనిపై హెచ్ఎండీఏ కసరత్తు చేస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచింది. మార్చి నెలాఖరుకు టెండర్ గడువు ముగిసిన తర్వాత మొత్తం 4 కంపెనీలు తమ బిడ్లను దాఖలు చేశాయి. బిడ్లు దాఖలు చేసిన కంపెనీలకు సంబంధించిన అన్ని సాంకేతిక అంశాల పరిశీలన పూర్తి కాగా ఇక ఆర్థిక అంశాలకు సంబంధించి అధికారులు అధ్యయనం చేశారు. అన్ని అర్హతలు గుర్తించిన అనంతరం ఎక్కువగా కోట్ చేసిన సంస్థకు ఓఆర్ఆర్ ను టోల్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో లీజుగు అప్పగించారు. ఇందులో భాగంగా ముంబయికి చెందిన ఐఆర్బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ కి బిడ్ దక్కింది. ఓఆర్ఆర్ ను మొత్తం 158 కిలోమీటర్ల మేర నిర్మించారు. పలు జాతీయ, రాష్ట్ర రహదారులు దీనికి అనుసంధానమై ఉన్నాయి. ఓఆర్ఆర్ పై ఎక్కి, దిగడానికి 44 పాయింట్లు ఉన్నాయి. అలాగే 22 ఇంటర్ ఛేంజ్ జంక్షన్లు ఉన్నాయి. టోల్ వసూళ్ల కింద ఏటా రూ.400 నుండి రూ.450 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుంది. దీనిని ఏటా 5 శాతం వరకు పెంచుకునే వెసులుబాటు ఉంది.

# పాక్‌కు హెచ్చరికలు

ఎలాంటి ఆపద రాకుండా సైన్యం కాపాడుతోందని అలాంటి సమయంలో భారత్ వైపు చూసేందుకు కూడా శత్రు సైన్యం భయపడుతుందని అన్నారు. కేవలం కార్గిల్ యుద్ధమే కాకుండా దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సైనికులు తమ ధైర్య సాహసాలు ప్రదర్శించారని కొనియాడారు. కార్గిల్ యుద్ధంలో గెలిచినా భారత బలగాలు నియంత్రణ రేఖను దాటకుండా శాంతియుతంగా ఉన్నామన్నారు. అంతర్జాతీయ చట్టాలకు భారత్ కట్టుబడి ఉందని అందుకే అప్పుడు నియంత్రణ రేఖను దాటలేదని వెల్లడించారు. కానీ అవసరమైతే భవిష్యత్తులో ఎల్ఓసీని దాటుతామని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్విటర్‌లో కార్గిల్ అమరవీరులకు నివాళులు అర్పించారు. కార్గిల్ యుద్ధంలో అసాధారణ ధైర్య సాహసాలను ప్రదర్శించిన సైన్యం సేవలను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అని రాష్ట్రపతి పేర్కొన్నారు. కార్గిల్ విజయ్ దివస్ భారత సైన్యం ధైర్యాన్ని గుర్తుకు తెస్తుందని అది ప్రజలకు ఎంతో స్ఫూర్తినిస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

# మన అమ్మాయిలు,
## మహిళలు మిస్సింగ్

డిమాండ్ చేస్తుందా నిలదీశారు. పోనీ, బాలికలు, మహిళల మిస్సింగ్‌పై వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందా అంటూ వరుస ప్రశ్నలు సంధించారు. ఈ వ్యవహారంపై హోం శాఖ, డీజీపీ స్పందించాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. అలాగే, మహిళా కమిషన్ నిద్రలేవాలి, వైసీపీ నుంచి ఏపీ కాపాడాలి అంటూ పవన్ కళ్యాణ్ హ్యాష్ ట్యాగ్‌లు జోడించారు. కాగా, ఇటీవల వారాహి విజయయాత్రలో భాగంగా ఏలూరులో నిర్వహించిన సభలో మహిళల అదృశ్యంపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో పెను దుమారం రేపిన విషయం తెలిసిందే. ఇవే విషయాలను కేంద్ర ప్రభుత్వం వెల్లడించడంతో పవన్ కళ్యాణ్ మరోసారి తీవ్రంగా స్పందించారు.

# కేంద్రంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మణిపూర్ హింసాకాండపై పార్లమెంటులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన చేయాల్సిందేనని పట్టుబట్టిన విపక్ష కూటమి 'ఇండియా' అవిశ్వాస తీర్మానం అస్త్రాన్ని ప్రయోగించింది. వ్యూహాత్మకంగా ఈశాన్య రాష్ట్ర ఎంపీ గౌరవ్ గొగొయ్‌తో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చింది. ఇదే అంశంపై విపక్ష కూటమిలో లేని భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ నామా నాగేశ్వర రావు కూడా నోటీసు ఇచ్చారు. ఈ నోటీసులను ఆమోదించినట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అవిశ్వాస తీర్మానంపై చర్చకు అనుమతిస్తున్నట్టు ప్రకటించిన స్పీకర్ ఓం బిర్లా అఖిలపక్ష భేటీ తర్వాత తేదీని ఖరారు చేస్తామని స్పష్టం చేశారు. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే ప్రధాని మోదీ తప్పనిసరిగా మాట్లాడాల్సి వస్తుందని, తమకూ పలు అంశాలను లేవనెత్తడానికి అవకాశం లభిస్తుందని విపక్ష కూటమి యోచిస్తోంది. ఇప్పటికే తీర్మాన ముసాయిదాను కూడా సిద్ధం చేశాయి. అవిశ్వాస తీర్మానంపై 50 ఎంపీలు సంతకాలు చేశారు. అయితే, మొత్తం 543 మంది సభ్యులున్న లోక్‌సభలో ఎన్డీయే కూటమికి 330 మందికిపైగా సభ్యుల మద్దతుంది. 'ఇండియా'కు 140 మంది సభ్యులున్నారు. మరో 60 మందికిపైగా ఎంపీలు ఏ కూటమిలోనూ లేరు. దీంతో అవిశ్వాస తీర్మానం వీగిపోవడం దాదాపు ఖాయమే. అయినప్పటికీ, కేవలం మణిపూర్ హింసపై చర్చల కోసం ప్రతిపక్షాలు ఈ వ్యూహాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. కాగా ఐదేళ్ల కిందట 2018లో మోదీ ప్రభుత్వంపై ఇలాగే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఏపీకి నిధుల విషయంలో టీడీపీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానానికి యూపీఏ కూటమి మద్దతు తెలిపింది. ఎన్డీయేకు 325 మంది, విపక్షాలకు 126 మంది మద్దతు ఇవ్వడంతో అది వీగిపోయింది. ఇప్పటి వరకూ స్వాతంత్ర భారత చరిత్రలో 27 సార్లు అవిశ్వాసం ప్రవేశపెట్టగా.. కేవలం రెండు సందర్భాల్లో మాత్రమే ప్రభుత్వాలు కూలిపోయాయి. మొదటిసారి 1979లో మొరార్జీ దేశాయ్.. తర్వాత 1999లో అటల్ బిహార్ వాజ్‌పేయ్‌లు ప్రధాని పదవికి రాజీనామా చేశారు. అత్యధికంగా అవిశ్వాస తీర్మానం ఎదుర్కొన్న ప్రధానిగా ఇందిరా గాంధీ రికార్డులకెక్కారు.

# భద్రాచలం వద్ద ఉగ్ర గోదావరి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో అతి భారీ వర్షాలు కురుస్తోన్నాయి. హైదరాబాద్ మొదలుకుని అన్ని జిల్లాల్లోనూ ఏకధాటిగా వర్షాలు పడుతున్నాయి. ఫలితంగా– వాగులు, వంకలు పొంగుతున్నాయి. ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తోన్న వర్షాల వల్ల అటు గోదావరి నది వరదనీటితో పోటెత్తుతోంది. మరో రెండు రోజుల పాటు ఇవే పరిస్థితులు ఉంటాయని, మరిన్ని భారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదవుతుందని వివరించింది. ఇప్పటికే పలు జిల్లాల్లో వర్షాల ధాటికి అతలాకుతలం అయ్యాయి. ముమ్ముందు మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న అతిభారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలన్నింటికీ సెలవును ప్రకటించింది ప్రభుత్వం. హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్ సహా ఎనిమిది జిల్లాలకు ఆరేంజ్ అలర్ట్ సైతం జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, యాదాద్రి, ఖమ్మం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ కేంద్రం. దీనితో ఆయా జిల్లాల అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతవాసులను అప్రమత్తం చేసింది. నదీ పరీవాహక ప్రాంత ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల ధాటికి గోదావరి పోటెత్తింది. బుధవారం రాత్రి 9:30 గంటల సమయానికి భద్రాచలం వద్ద ప్రమాదకర స్థాయికి చేరుకుంది. వరద ప్రవాహం 48 అడుగులకు చేరింది. దీనితో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం వంటి మండలాల వెళ్లే రహదారులపై వరదనీరు చేరుకోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. పోలీస్ డైరెక్టర్ జనరల్ అంజనీ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు జిల్లాల పోలీస్ సూపరింటెండెంట్లతో మాట్లాడారు. ప్రాణనష్టాన్ని నివారించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల తీవ్రత మరో 48 గంటల పాటు ఉంటుందని, పోలీసు యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఇది మోదీ ఇస్తున్న హామీ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వచ్చే లోక్ సభ ఎన్నికల్లో గెలిచి బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తుందని, అప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే మూడో స్థానానికి ఎగబాకుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలో ప్రగతి మైదాన్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ. భారత దేశంలో మౌలిక సదుపాయాల్లో మార్పు వచ్చిందని, తూర్పు నుండి పడమరకు, ఉత్తరం నుండి దక్షిణం వరకు ఎన్నో సౌకర్యాలు వచ్చినట్లు చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు బ్రిడ్జి, అతి పొడవైన సొరంగం దేశంలో ఉన్నాయన్నారు. అత్యంత ఎత్తైన మోటార్ రోడ్డు, అతిపెద్ద స్టేడియం, అత్యంత పెద్ద విగ్రహం మన వద్దనే ఉన్నాయన్నారు. బీజేపీ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ పదో స్థానంలో ఉందని, రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదో స్థానానికి ఎగబాకిందన్నారు. మూడోసారి గెలిచాక ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందని, ఇది మోదీ ఇస్తున్న హామీ అని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం వచ్చాక 60 ఏళ్లలో 20,000 కిలో మీటర్ల రైల్వే లైన్ ను మాత్రమే విద్యుద్ధీకరిస్తే గత తొమ్మిదేళ్లలో తాము 40,000 కిలో మీటర్ల రైల్వే లైన్లను విద్యుద్ధీకరించామని, ఇప్పుడు ప్రతి నెల 6 కిలో మీటర్ల మెట్రో లైన్ ను పూర్తి చేస్తున్నామన్నారు. 4 లక్షల కిలో మీటర్ల మేర గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. విమానాశ్రయాల సంఖ్య 150కి చేరుకుందన్నారు. ఈ కొత్త ఐటీపీఓ కాంప్లెక్స్‌కు భారత్ మండపంగా నామకరణం చేశారు. ఈ కాంప్లెక్స్‌కు భారత్ మండపం అనే పేరును వినూత్నంగా ఆవిష్కరించారు. భారత్ మండపం అంటూ హిందీలో రాసిన ఓ ఎరుపురంగు వస్త్రాన్ని మోదీ డ్రోన్ ద్వారా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా మోదీ స్వయంగా ఆ డ్రోన్‌ను ఎగురవేయడం కనిపించింది. 123 ఎకరాల్లో నిర్మితమైన ఐటీపీఓ కాంప్లెక్స్ ఇది. అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్లు, సమావేశాలు, అత్యున్నత స్థాయి భేటీలు, సదస్సులు, వర్క్‌షాప్స్, కాన్ఫరెన్సులు, ఎగ్జిబిషన్లను నిర్వహించుకోవడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం– ఈ కాంప్లెక్స్‌ను రూపకల్పన చేసింది. ఇదివరకు ఐటీపీఓ భవనాన్ని పడగొట్టి దాని స్థానంలో కొత్తగా దీన్ని నిర్మించింది. భారత్ మండపంలో జీ20 సమ్మిట్‌ను నిర్వహించబోతోంది కేంద్ర ప్రభుత్వం. ఈ ఏడాది సెప్టెంబర్ 9, 10 తేదీల్లో జీ20 సదస్సు ఇక్కడ ఏర్పాటు కానుంది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా వనమా లాంటివారే

పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు అందరూ వనమా వెంకటేశ్వరరావు లాంటివారేనని షర్మిల ఎద్దేవా చేశారు. వారు అందరూ ఎన్నికల సంఘాన్ని తప్పుదోవ పట్టించిన వాళ్లే అని, దొరల్లా చెలామణి అవుతున్నారని ఎద్దేవా చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేల అఫిడవిట్లు తక్షణం తనిఖీ చేసి, తప్పుడు సమాచారం ఇచ్చిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని షర్మిల డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వైఎస్సార్ తెలంగాణ పార్టీ విజ్ఞప్తి చేస్తుందని షర్మిల ట్వీట్ చేశారు. "బీఆర్ఎస్ లో ఉన్న ఎమ్మెల్యేలంతా మరో వనమాలే.అంతా ఎన్నికల కమీషన్ ను తప్పు దోవ పట్టించిన వాళ్లే. దొరల్లా చెలామణి అవుతూ దొరక్కుండా తిరుగుతున్న దొంగలే. ఎన్నికల అఫిడవిట్లో చూపింది గోరంతైతే దాచింది కొండంత. లెక్కకు రాని ఆస్తులు, అంతస్తులు అనంతం.అధికార పార్టీ ఎమ్మెల్యేల అఫిడవిట్లు తక్షణం తనిఖీ చేసి, తప్పుడు సమాచారం ఇచ్చిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి %ూ=% తెలంగాణ పార్టీ విజ్ఞప్తి చేస్తుంది. ఎన్నికల సంఘాన్ని మోసం చేసి అధికారం అనుభవిస్తున్న వారిని మళ్లీ పోటీకి అనర్హులుగా ప్రకటించాలని కోరుతున్నాం" అని వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు.ఇటీవలే షర్మిల సీఎం కేసీఆర్ పై విమర్శలు చేశారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టే ఛాన్స్ లేదన్నారు వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల. తొలిసారి ఉద్యమ సెంటిమెంట్ తో ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన కేసీఆర్ రెండోసారి తెలంగాణ ఆత్మగౌరవం పేరుతో కుర్చీని కాపాడుకున్నారు అని ఎద్దేవా చేశారు. మూడోసారి గెలిచే ఛాన్సే లేదని, దమ్ముంటే సిట్టింగులకు సీట్లు ఇచ్చి ఎన్నికల బరిలో నిలవాలని సీఎం కేసీఆర్ కు షర్మిల సవాల్ విసిరారు. ఇన్నాళ్లు దొరగారు దర్జాగా గడీల్లో ఉంటే పార్టీ ఎమ్మెల్యేలు బందిపోట్ల లెక్క ప్రజల మీద పడి దోచుకున్నారు అని ఆరోపించారు.ఎన్నో ఆశలు, ఆశయాలతో సాధించుకున్న తెలంగాణలో తొమ్మిదేండ్ల నుంచి అవినీతి ఏరులై పారించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. తన కుటుంబానికి పదవులు కట్టబెట్టి, ఉద్యమ ద్రోహులను నెత్తిన పెట్టుకున్నాడు కేసీఆర్ అని మండిపడ్డారు. కేసీఆర్ ఫాంహౌస్ లో కూర్చుంటే ఎమ్మెల్యేలు కబ్జాలు, అవినీతికి పాల్పడ్డారని పదే పదే ప్రస్తావించారు. నేతల అవినీతిని ప్రశ్నించిన వారిని చితకబాదారు.
సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని కేసీఆర్ కు అర్థమైందన్నారు షర్మిల. అందుకే సర్వేల పేరుతో హడావుడి చేస్తున్నారని వ్యాఖ్యానించారు.సిట్టింగులకు సీట్లు అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే సర్వేలు ఎందుకు చేస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ జనం ఎమ్మెల్యేలపై గుర్రుగా ఉన్నారని తెలుసుకున్న దొర ఉలిక్కిపడుతున్నారు అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేలను మారిస్తే తప్ప ఎన్నికల్లో గట్టెక్కలేనని తెలుసుకున్నారు కేసీఆర్. మీది అవినీతిరహిత పాలనే అయితే, హామీలు నెరవేర్చి ఉంటే ఎన్నికల మ్యానిఫెస్టోకి న్యాయం చేసిన వారే అయితే మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు ఇచ్చి ఎన్నికల బరిలో నిలవాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ కు దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలన్నారు. మీరు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సుద్ధపూసలు అయితే గెలిచి మీ పాలనకు ఇది రెఫరెండం అని ప్రూవ్ చేయాలని వైఎస్సార్ టీపీ డిమాండ్ చేసింది.

## మరో పాన్ ఇండియా సినిమాలో

# నటించబోతున్న విజయ్ దేవరకొండ.?



రౌడీ హీరో విజయ్ దేవరకొండ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. విజయ్ దేవరకొండకు యూత్ లోభారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. పెళ్లి చూపులు సినిమాతో విజయ్ దేవరకొండ మొదటి హిట్ ను అందుకున్నాడు. ఇక అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారిపోయాడు. అర్జున్ రెడ్డి సినిమాతో విజయ్ దేవరకొండ రేంజ్ మారిపోయింది. వరుసగా స్టార్ దర్శకులతో సినిమాలను చేస్తూ వస్తున్నాడు.ఇది ఇలా ఉంటే గత ఏడాది విజయ్ దేవరకొండ లైగర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. భారీ అంచనాలతో విడుదలైన ఈ సినిమా ఊహించిన విధంగా డిజాస్టర్ గా నిలిచింది.భారీ బడ్జెట్ తో తెరకెక్కించిన ఈ సినిమా భారీ విజయం సాధిస్తుంది అని మూవీ మేకర్స్ ఊహించారు.. కానీ ఈ సినిమా నిర్మాతలకు భారీ నష్టాన్ని మిగిల్చింది.. లైగర్ మూవీ తర్వాత విజయ్ నటిస్తున్న తాజా చిత్రం ఖుషి.ఈ సినిమాలో స్టార్ హీరోయిన్ సమంత హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ కూడా పూర్తి అయ్యింది. సెప్టెంబర్ 1 న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీగా అంచనాలు వున్నాయి.. కాగా ఈ సినిమా నుంచి విడుదలైన పాటలు మరియు పోస్టర్ లకు ప్రేక్షకుల నుంచి అదిరిపోయే రెస్పాన్స్ లభించింది. విజయ్ దేవరకొండ ఖుషి సినిమా తరువాత దర్శకుడు గౌతమ్ తిన్నూరి తో సినిమాని చేయబోతున్నాడు. ఈ సినిమాలో యంగ్ బ్యూటి శ్రీ లీల హీరోయిన్ గా నటిస్తుంది.

అలాగే తనకు గీతా గోవిందం వంటి సూపర్ హిట్ ఇచ్చిన దర్శకుడు పరశురామ్ తో మరో సినిమా చేస్తున్నాడు విజయ్ దేవరకొండ.. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్నారు.అలాగే ఈ సినిమాలో హాట్ బ్యూటీ మృనాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుంది.తాజాగా విజయ్ దేవరకొండకు సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. విజయ్ దేవరకొండ మరో పాన్ ఇండియా సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. విజయ్‌తో నిర్మాత దిల్ రాజు కొత్తగా పాన్-ఇండియన్ మూవీకి ప్లాన్ చేస్తున్నాడు. ఈ భారీ బడ్జెట్ చిత్రానికి మోహన్ కృష్ణ ఇంద్రగంటి దర్శకత్వం వహించనున్నట్లు సమాచారం..ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం.

# అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది



బుల్లితెరపై విశేషమైన ఆదరణ పొందింది బిగ్ బాస్. ఈ రియాలిటీ షో ద్వారా ఎంతోమంది సెలబ్రిటీలుగా మారారు. అలాంటి వారిలో గ్లామరస్ బ్యూటి సిరి హన్మంత్ ఒకరు. యూట్యూబ్ లో సుధీర్ఘకాలంగా హడావిడి చేసిన ఈ ముద్దుగుమ్మ బిగ్ బాస్ షో ద్వారా తెగ పాపులర్ అయిపోయింది. ఆమె ప్రియుడు శ్రీహాన్ తో కలిసి అనేకమైన వెబ్ సిరీస్ లలో నటించి ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఉంటోంది. అంతేకాకుండా సోషల్ మీడియాలోనూ ఘాటైన తన సొగసు ఫొటోలు పెడుతూ హీట్ పెంచుతోంది. బుల్లితెర రంగం: అందాల ముద్దుగుమ్మ సిరి హన్మంత్ మొదట్లో ఒక రిపోర్టర్‌గా యూట్యూబ్ చానెల్‌లో పని చేసింది. ఆ తర్వాత కొన్ని న్యూస్ ఛానెళ్లలో సైతం న్యూస్ రీడర్‌గా చేసి తన మాటలతో ఆకట్టుకుంది. అలా పాపులర్ అయిన బ్యూటిఫుల్ సిరి హన్మంత్ అనంతరం బుల్లితెర రంగంలోకి అడుగు పెట్టింది. ఈ క్రమంలోనే 'ఎవరే నువ్వు మోహినీ', 'సావిత్రమ్మ గారి అబ్బాయి', 'అగ్ని సాక్షి' వంటి సీరియళ్లలో నటించింది. వెబ్ సిరీసులు: సీరియళ్లలో మంచి నటనతో, చక్కనైన నవ్వుతో ఆకట్టుకున్న గ్లామరస్ చిన్నది సిరి హన్మంత్ మంచి పాపులారిటీ సంపాదించుకుంది. బుల్లితెర రంగంలో నటిగా అప్పుడప్పుడే ఎదుగుతోన్న సమయంలోనే సిరి హన్మంత్ 'ఇద్దరి లోకం ఒక్కటే', 'ఒరేయ్ బుజ్జిగా' వంటి సినిమాల్లోనూ నటించి సత్తా చాటింది. అంతేకాకుండా 'మరపురాని ప్రేమకథ', 'దట్', '4 డేస్ విత్ సిరి', 'లవ్ అండ్ డౌట్' వంటి వెబ్ సిరీస్‌లలో నటించింది. 2021 సంవత్సరం: సీరియళ్లు, వెబ్ సిరీస్, సినిమాలతోపాటు కొన్ని స్పెషల్ మ్యూజిక్ ఆల్బమ్స్, స్పెషల్ వీడియోలు చేసిన సిరి హన్మంత్ కు మంచి క్రేజ్ ఏర్పడింది. దీంతో ఆమెకు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక ప్రేక్షకాదరణ పొందుతున్న బిగ్ బాస్ షోలో పాల్గొనే అవకాశం దక్కింది. అలా 2021లో సెప్టెంబర్ 5న ప్రారంభమైన బిగ్ బాస్ తెలుగు ఐదో సీజన్‌లోకి ఈ ముద్దుగుమ్మ ఎంట్రీ ఇచ్చింది.

కాగా టెంపరేచర్ పెంచేలా: బిగ్ బాస్ తర్వాత పులి మేక వెబ్ సిరీసుతో అలరించింది సిరి హన్మంత్. అలా పలు సినిమాలు, సిరీసులు చేస్తున్న ఈ బ్యూటి సోషల్ మీడియాలో గ్లామర్ షో చేస్తూ కొత్త కొత్త ఫొటోలతో కవ్విస్తుంటుంది.

అలా తాజాగా పర్పుల్ కలర్ డ్రెస్ వేసుకున్న సిరి ఘాటుగా పోజులు ఇవ్వడమే కాకుండా అందాలతో ఉక్కిరిబిక్కిరి చేసింది. ఇదివరకు ఏమాత్రం చూడని విధంగా అందాలతో టెంపరేచర్ పెంచేసింది ఈ బ్యూటి.

# అందాన్ని మరింత ఎక్కువ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది



హీరోయిన్లకి అందం ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక అలా అందంగా కనిపించడం కోసం కొందరు శస్త్ర చికిత్స చేయించుకోవడానికి కూడా ఏమాత్రం ఆలోచించరు.తమ అందాలను సర్జరీల ద్వారా మరింత మెరుగుపరచుకోవడానికి ఎంతటికైనా తెగిస్తారు కొంతమంది హీరోయిన్లు. ఇక హీరోయిన్ హనీ రోజ్ సైతం శస్త్ర చికిత్స తో తన అందాన్ని మరింత ఎక్కువ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది అన్న సమాచారం ఇప్పుడు వైరల్ అవుతుంది. అయితే ఈ మలయాళీ భామ 14 వయదిల్ అనే మలయాళ సినిమాతో 2004లో ఇండస్ట్రీకి హీరోయిన్గా పరిచయమైంది. ఇక అలా అక్కడ కొన్ని సినిమాలు చేస్తూ తమిళంలో మొదలు కనవే తోపాటు చాలా సినిమాల్లో హీరోయిన్గా నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అప్పటికి హీరోయిన్గా మంచి గుర్తింపు తెచ్చుకొని కొనసాగుతున్న హనీ రోజ్ ఇటీవల బాలకృష్ణ హీరోగా నటించిన వీర సింహారెడ్డి సినిమాలో బాలయ్య సరసన హీరోయిన్గా నటించి తెలుగు ప్రేక్షకులను తెగ ఆకట్టుకుంది ఈ అందాల తార. ఇక ఈ హీరోయిన్ కి సోషల్ మీడియాలో సైతం లక్షల్లో ఫాలోవర్స్ ఉన్నారు. ఈ నేపథ్యంలోని తాజాగా ఈ ముద్దుగుమ్మ తన అందం గురించి వస్తున్న వార్తలపై స్పందించింది. హీరోయిన్గా గ్లామర్రంగంలో అందర్నీ కాపాడుకోవడం అవసరమే కదా అంటూ పేర్కొంది. ఇక అందుకోసం సౌందర్య సాధనాలను వాడుతున్నానంటూ ఈ సందర్భంగా పేర్కొంది. అయితే చాలామంది ప్రచారం చేస్తున్నట్లుగా శస్త్ర చికిత్స మాత్రం నేను చేయించుకోలేదు అంటూ ఈ సందర్భంగా స్పష్టం చేసింది హని. నటిగా కొనసాగడం సాధారణ విషయం కాదు అని.. తన అందం అనేది భగవంతుడు సృష్టించిందని చెప్పుకు వచ్చింది ఈమె. దీంతో ఇప్పటికైనా హనీ రోజ్ అందం పై వస్తున్న ట్రోల్స్ కి ఫుల్స్టాప్ పడుతుందా లేదా అన్నది చూడాల్సి ఉంది. అయితే ప్రస్తుతం హనీ రోజ్ చేసిన ఈ వ్యాఖ్యలు కాస్త ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతున్నాయి..!!

## హృతిక్ రోషన్ కోసం ట్రై చేస్తున్న టాలీవుడ్ డైరెక్టర్.!



ఆయనో తెలుగు సినీ దర్శకుడు.! పెద్దగా అనుభవం ఏమీ లేదు. కాకపోతే, ఇటీవలే ఓ హిట్టు కొట్టేశాడు. దానికి జాతీయ స్థాయిలో ప్రశంసలూ దక్కాయ్.! అంతే, ఆ దర్శకుడ్ని వెంటేసుకుని.. బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌తో సినిమా కోసం ముంబైలో ప్రయత్నాలు ప్రారంభించింది ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ. టాలీవుడ్ నిర్మాణ సంస్థే అయినా, బాలీవుడ్‌లోనూ బాగానే పరిచయాలున్నాయ్.. ఆ బ్యానర్ నడుపుతున్న నిర్మాతకి. ప్చ్.. హృతిక్ రోషన్ అపాయింట్మెంట్ అయితే దొరకలేదట. దాంతో, ఒకింత నిరాశ చెందాడట ఆ యువ దర్శకుడు. కానీ, హృతిక్ టైమ్ ఇస్తే.. ఖచ్చితంగా ప్రాజెక్ట్ సెట్ అయ్యే అవకాశాలున్నాయ్. హృతిక్ కూడా టాలీవుడ్‌తో 'టై-అప్' అయ్యే ప్రయత్నాల్లోనే వున్నాడు. 'వార్-2' సినిమాని ఎన్టీయార్‌తో కలిసి చేస్తున్నాడు కదా హృతిక్.!

## నేడు "భోళా శంకర్" ట్రైలర్ లాంచ్ చేయనున్న రామ్ చరణ్




ఇక ఈ జూలై నుంచి అయితే ఒకో పెద్ద సినిమా నెక్స్ట్ వచ్చే ప్రతి నెల నుంచి టాలీవుడ్ సహా సౌత్ ఇండియా నుంచి వస్తూ సందడి చేయనున్నాయి. ఇప్పుడు జూలై మెగా బ్రదర్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ ల బ్రో చిత్రాలు రాబోతుండగా నెక్స్ట్ అయితే ఆగస్ట్ లో మెగాస్టార్ చిరంజీవి నటించిన సాలిడ్ చిత్రం 'భోళా శంకర్' ఇప్పుడు రాబోతుంది. మరి దర్శకుడు మెహర్ రమేష్ తెరకెక్కించిన ఈ చిత్రం తమిళ సినిమా "భోళా శంకర్" కి అయితే రీమేక్ గా తెరకెక్కుతుంది. అయితే ఈ చిత్రం ట్రైలర్ ని మేకర్స్ ఈ జూలై 27న లాంచ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే లేటెస్ట్ గా ఈ ట్రైలర్ పై మేకర్స్ మరో సూపర్ న్యూస్ ని ఐతే అందించారు. కాగా దీనితో ఈ చిత్రం ట్రైలర్ ని మన టాలీవుడ్ లో మోస్ట్ లక్కీ హ్యాండ్ అయినటువంటి మెగా వారసుడు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తో లాంచ్ చేయిస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. అయితే రామ్ చరణ్ లాంచ్ చేసిన ప్రతి సినిమా ట్రైలర్ కూడా పెద్ద హిట్ అవ్వడమే కాకుండా బాక్సాఫీస్ దగ్గర కూడా చాలా చిత్రాలు భారీ సక్సెస్ లు అందుకున్నాయి. మరి వాటిలో "విక్రమ్", "కేజీఎఫ్ 2" లాంటి సినిమాలు కూడా ఉన్నాయి. సో దీనితో రామ్ చరణ్ హ్యాండ్ తో రీమేక్ అయ్యిన భోళా శంకర్ కి కూడా ఏమన్నా కలిసి వస్తుందో లేదో అనేది చూడాలి మరి. కాగా ఈ చిత్రానికి మహతి సాగర్ సంగీతం అందిస్తుండగా తమన్నా హీరోయిన్ గా కీర్తి సురేష్ చిరు కి చెల్లెలి పాత్రలో నటిస్తుంది.

# ఆక్యుపెన్సీతో బేబీ దూసుకుపోతోంది



ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన లేటెస్ట్ మూవీ బేబీ. సాయి రాజేష్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీని మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ మీద ఈ చిత్రాన్ని ఎస్కేఎన్ నిర్మించారు. ఈ సినిమాలో విరాజ్ అశ్విన్ మరో కీలకపాత్రలో నటించారు. చిన్న సినిమాగా వచ్చి యూత్ ని బాగా అట్రాక్ట్ చేస్తోంది ఈ బేబీ. దీంతో ఆనంద్ దేవరకొండతో పాటు వైష్ణవి చైతన్య ఇద్దరికీ ఓ రేంజ్ క్రేజ్ దక్కుతోంది. ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చేశారు ఈ ఇద్దరూ. బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తున్న ఈ సినిమా సక్సెస్ ఎంజాయ్ చేస్తోంది టీం అంతా. రిలీజ్ రోజు నుంచే కలెక్షన్ల ఊచకోత షురూ చేసిన ఈ బేబీ.. థియేటర్స్ దద్దరిల్లే ఆక్యుపెన్సీతో దూసుకుపోతోంది. రెండో వారంలోకి ఎంట్రీ ఇచ్చాక కూడా ఏ మాత్రం బ్రేకులు వేయకుండా భారీ ఎత్తున కలెక్షన్స్ రాబడుతోంది. విడుదలకు ముందే టీజర్, ట్రైలర్, పాటలతో మంచి బజ్‌ను క్రియేట్ చేసిన ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర అదరగొడుతోంది. జూలై 14న గ్రాండ్‌గా విడుదలై ఇప్పటివరకు బాక్సాఫీస్ దాడి చేస్తూనే ఉంది ఈ బేబీ. రెండు తెలుగు రాష్ట్రాలను వర్షాలు అతలాకుతలం చేస్తుంటే కూడా బేబీ కలెక్షన్ల సునామీ ఆగడం లేదు. జోరు వర్షాల్లో కూడా ఈ బేబీ కోసం ఆడియన్స్ థియేటర్ల బాట పడుతున్నారు. దీంతో 12వ రోజు కూడా చెప్పుకోదగిన కలెక్షన్స్ రాబట్టింది ఈ సినిమా. 11వ రోజుతో పోల్చితే స్వల్పంగా వసూళ్లు తగ్గాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 12వ రోజుకు గాను 1.21%జతీ% వసూళ్లు రాబట్టింది ఈ బేబీ. మొత్తంగా చూస్తే ఈ 12 రోజుల్లో 30.52%జ=% నెట్ (55.55%జతీ%ది గ్రాస్) వసూలైంది. 10 కోట్ల లోపు బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ, ఫస్ట్ వీక్‌లో దాదాపు రూ.40 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి వావ్ అనిపించింది. రెండో వారంలో కూడా అదే జోష్ కంటిన్యూ చేస్తోంది. బేబీ జోష్ చూస్తుంటే మూడో వారం కూడా కలెక్షన్స్ జోరుగా వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తం మీద 10 కోట్ల రేంజ్ బడ్జెట్ తో తెరకెక్కిన బేబి మూవీ మొత్తం మీద 25 కోట్లకు పైగా ప్రాఫిట్ మార్క్ అందుకోవడం విశేషం. టాలీవుడ్ మీడియం రేంజ్ మూవీస్ లో ఈ రేంజ్‌లో లాభాలను అందుకున్న సినిమాగా బేబి మూవీ కొత్త చరిత్రను సృష్టించిందని చెప్పుకోవచ్చు.

# 30వేల మంది మహిళలు అదృశ్యం నిజమే

## రాజ్యసభలో వెల్లడించిన కేంద్రం




- ఇంత మంది మహిళల మిస్సింగ్ వెనుక ఎవరున్నారు.?
- మహిళల అదృశ్యంపై రాష్ట్ర ప్రభుత్వ మౌనం వెనుక అర్థం ఏమిటి.?
- నిద్రపోతున్న రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పింది వాస్తవాలేనా.?
- ఆంధ్రప్రదేశ్ లో మహిళల అక్రమ రవాణా భారీగా జరుగుతోందా.?
- మహిళల అదృశ్యం వెనక వాలంటీర్లే కారణమా.?

**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో మహిళల మిస్సింగ్ అంశం రాజకీయంగా చర్చనీయాంశమయింది. ఈ మహిళల మిస్సింగ్ వెనుక వాలంటీర్లు ఉన్నారని తనకు కొంత మంది చెప్పారంటూ పవన్ కల్యాణ్ చేసిన విమర్శలు దుమారం రేపాయి. పవన్ పై కేసులు పెట్టేందుకు ప్రభుత్వం జీవో కూడా ఇచ్చింది. అయితే ఇప్పుడు పార్లమెంట్ లో కేంద్రం నిజంగానే మూడేళ్లలో ముప్పై వేల మంది మిస్సయ్యారని అధికారికంగా సమాచారం ఇచ్చింది. మహిళల మిస్సింగ్‌పై పార్లమెంట్ సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సమాధానం ఇచ్చింది. ఇందులో 2019 నుంచి 2022 వరకూ మిస్సింగ్ కేసుల వివరాలు అన్ని రాష్ట్రాలవీ ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో 2019లో 2186 మంది బాలికలు మిస్సయ్యారు. అంటే 18ఏళ్ల కన్నా తక్కువ వయసు ఉన్న వారిని బాలికల కేటగరిలో చేరుస్తారు. 6252 మంది మహిళలు మిస్సయ్యారు. అలాగే 2020లో 2374 మంది బాలికలు, 7057 మంది మహిళలు ఆచూకీ లేకుండా పోయారు. 2021లో ఈ సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. 3358 మంది బాలికలు, 8969 మంది మహిళలు కనిపించకుండా పోయారు. మొత్తంగా వీరి సంఖ్య 30196 మంది. వీరిలో కొంత మంది ఆచూకీ తర్వాతా తెలిసిందని కేంద్ర హోంశాఖ చెబుతోంది. దేశం మొత్తం మీద మూడున్నర లక్షల మందికిపైగా చిన్నారులు, మహిళలు మిస్సింగ్ అయినట్లుగా కేంద్రం లెక్కలు చెబుతున్నాయి. ఏపీ కన్నా తెలంగాణలో ఎక్కువ మిస్సింగ్ కేసుల నమోదయ్యాయి. దాదాపుగా నలభై వేల మంది మిస్సింగ్ అయినట్లుగా రికార్డులు ఉన్నట్లుగా కేంద్ర హోంశాఖ చెబుతోంది. మహిళల మిస్సింగ్ అంశం రాజకీయంగా ఏపీలో దుమారం రేపడంతో అసలైన డేటా ఏమిటన్నదానిపై ఆసక్తి ఏర్పడింది. ప్రభుత్వం కూడా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ ఏపీలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన మూడేళ్లలోనే ముప్పై వేల మంది మిస్సయ్యారని తేలడంతో ఈ అంశం మరోసారి రాజకీయంగా దుమారం రేపే అవకాశం ఉంది.



అయితే మహిళల మిస్సింగ్‌కు హ్యూమన్ ట్రాఫికింగ్‌కు సంబంధం లేదని వైసీపీ వర్గాలు వాదిస్తున్నాయి. మిస్సింగ్ కేసుల్లో అత్యధికం వెంటనే పరిష్కారమవుతున్నాయని చెబుతున్నారు. ప్రేమ లేకపోతే కుటుంబ సమస్యల కారణంగా తాత్కలిక ఆవేశంతో ఇంట్లో నుంచి వెళ్లిపోతున్న వారు మళ్లీ వెనక్కి వస్తున్నారని చెబుతున్నారు. అసలు ఈ మిస్సింగ్‌లకు వాలంటీర్లకు సంబంధం లేదని వాలంటీర్లు లేని చోట్ల కూడా పెద్ద ఎత్తున మిస్సింగ్ కేసులు నమోదవుతున్నాయని చెబుతున్నారు. అయితే మహానగరాలు హైదరాబాద్, ముంబై, బెంగళూరు ఉన్న రాష్ట్రాల్లో అత్యధిక మిస్సింగ్ కేసులు నమోదవుతున్నాయని టైర్ 2 సిటీలు ఉన్న ఏపీ లాంటి రాష్ట్రాల్లో అసాధారణ మిస్సింగ్ కేసులు నమోదవడం మాత్రం సీరియస్సేనని కొంత మది విశ్లేషిస్తున్నారు

# బీజేపీలోకి కాంగ్రెస్ సీనియర్లు

- బీజేపి లోకి భారీ చేరికల సూచనలు - కాంగ్రెస్, బీఆర్ఎస్ అసంతృప్తులకు బీజేపి గాలం
- రంగంలోకి ఈటల, డి కే అరుణ - ఎన్నికల కోసం 20 కమిటీల ఏర్పాటు - గ్రుపు రాజకీయాలను పక్కకు పెట్టి నూతన ఉత్సాహం నింపే ప్రయత్నం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గతంలో బీజేపి లోకి పెద్ద ఎత్తున బీఆర్ఎస్, కాంగ్రెస్ ల నుంచి చేరికలు కనిపించినను, ఆ తరువాత సీన్ రివర్స్ అయింది. కర్ణాటక ఎన్నికలతో తర్వాత కాంగ్రెస్ తెలంగాణలో బలోపేతం అయినట్లుగా కనిపిస్తుంది. బీఆర్ఎస్ బీజేపి లోని కీలక నేతలు చాలామంది ఇప్పటికే కాంగ్రెస్ లో చేరగా మరి కొంతమంది చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అనూహ్యంగా ఇప్పుడు కాంగ్రెస్ నుండి కొంత మంది సీనియర్లు బీజేపి కండువా కప్పుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతోంది. గత కొద్ది రోజులుగా చేరికలపై బీజేపి ప్రత్యేకంగా దృష్టి సారించింది. తెలంగాణలో బలమైన పార్టీగా అవతరించాలంటే పెద్ద ఎత్తున చేరికలు ఉండాలనే నిర్ణయానికి వచ్చింది.

దీనిలో భాగంగానే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలోని అసంతృప్త నేతలతో తరచుగా సంప్రదింపులు చేస్తు పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానాలు పంపుతున్నారు. ఆయితే ఆ ప్లాన్ వర్కౌట్ అవుతున్నట్టుగానే కనిపిస్తోంది. తాజాగా బీజేపి ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తో కాంగ్రెస్ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, మాజీ మంత్రి బాగారెడ్డి కుమారుడు, మెదక్ డిసిసిబి మాజీ చైర్మన్ జైపాల్ రెడ్డి, రంగారెడ్డి డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి తదితరులు భేటీ అయ్యారు. తెలంగాణ బీజేపి అధ్యక్షుడుగా కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడాని కంటే ముందుగానే వీరంతా భేటీ అయ్యారట. వీరి చేరిక దాదాపు ఖాయమైనట్లేనని ప్రచారం జరుగుతుంది.

ఈనెల 29న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, హైదరాబాద్ కు రానున్నారు. ఆయన సమక్షంలోనే వీరంతా బీజేపి తీర్థం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు బీజేపి వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకవేళ అమిత్ షా సమక్షంలో కుదరకపోతే ఢిల్లీకి వెళ్లీ అక్కడ అమిత్ షా లేదా జెపి నడ్డాల సమక్షంలో పార్టీలో చేరాలని నిర్ణయించు కున్నారట. తెలంగాణ బీజేపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ కూడా వివిధ ఉమ్మడి జిల్లాల్లోని అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలను బీజేపిలో చేర్చుకునే పనిలో ఉన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ పరంగా సన్నద్ధం కావడంలో భాగంగా దాదాపు 20 కమిటీలను నియమించే ఆలోచనతో ఉన్నారని సమాచారం. పెద్ద ఎత్తున పార్టీలోకి చేరికలు ఉండేల చూసుకుని ఎన్నికల నాటికి బలమైన పార్టీగా తెలంగాణలో అవతరించేందుకు బీజేపి ప్రయత్నాలు చేస్తుందని



తెలిసింది. చేరికల అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించడంతో పాటు, పార్టీ నాయకుల మధ్య ఉన్న గ్రూపు రాజకీయాలను సర్దుబాటు చేసి కొత్త ఉత్సాహం నింపే ఏర్పాట్లలో ఉన్నారు. ఎన్నికల వరకు ఇదే విధంగా పార్టీలోకి చేరుకలు ఉండేలా చూసుకుంటే తమకు ఇక తిరుగు ఉండదనే లెక్కల్లో కమలనాథులు ఉన్నారని విశ్వాసనీయ సమాచారం.

# మార్కెట్‌కి " టెండర్ " పెట్టారు

- బోయిన్పల్లి మార్కెట్లో టెండర్ల రూటే సపరేట్
- ఈ నెలతో ముగిస్తున్న చెత్తా, సెక్యూరిటీ టెండర్
- కనీసం నెలరోజుల ముందు నుంచే కసరత్తు చేయక వారంలోనే టెండర్ ప్రక్రియ పూర్తి
- గత వైఫల్యాలు పునరావృతం అవుతాయా.?
- అనుభవం లేని వాళ్లకి కాంట్రాక్టర్ కట్టకడుతారా.?
- అందమైన మార్కెట్ని, అందవికారంగా మారుస్తారా.?
- శుచి,శుభ్రత ని పాతరేసి.?
- చేతివాటం ప్రదర్శిస్తారా వేచి చూడాల్సిందే
- ఇరవై మూడు ఎకారాల ఇజ్జత్ రోడ్డుకు ఈడుస్తుంది ఎవరు.?

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో ఈ నెలతో చెత్త, సెక్యూరిటీ పాతటెండర్ ముగుస్తున్న నేపథ్యంలో బోయిన్ పల్లి మార్కెట్ ఎంపిక శ్రేణి అధికారి, పాలకమండలి కలిసి నూతన "టెండర్ "ని ఆహ్వానిస్తోంది.పాత చెత్త కాంట్రాక్టర్ చేసిన పనులను ప్రతి రోజూ ఎండకడుతున్న కమీషన్ ఏజెంట్లు.ఎక్కడ చూసినా ఏమున్నది గర్వ కారణం, మార్కెట్లో ఏ మూల చూసినా చెత్తా చెదారం తప్ప.అకస్మాత్తంగా సందర్శించినప్పుడు ఉన్నత అధికారులు , మార్కెట్ని మధ్యాహ్నం మూడు తరువాత మార్కెట్లో చెత్తని తొలిగిస్తారని,కొన్ని చోట్ల చెత్తను తరలించకుండా అక్కడే వదిలేస్తున్న దృశ్యాలు చూసి కూడా ఉన్నత అధికారు లకు సమాధానం ఇయ్యడం హాస్యాస్పదంగా ఉందంటున్నా రు స్థానిక ట్రైడర్స్.బోయిన్పల్లి మార్కెట్లోఉదయంనాలుగున్నర గంటల నుంచే వ్యాపారం మొదలౌతుంది, జనసంచారం మధ్యాహ్నం రెండున్నర గంటల తర్వాత రద్దీ సాధారణ పరిస్థితి కి చేరుతుంది.ఇక చేత్తకార్మికుల కు ఆసమయంలోఅంతరాయం లేకుండా ఉంటుంది,కానీసదరు కాంట్రాక్టర్ టెండర్ సొంతం చేసుకుని కింది స్థాయి సిబ్బంది కి పనులు అప్పజెప్పి,అధికారు లకు నెలకు కానుకలు అందజేస్తూ "పని పాతర మనం జాతర "అన్నచందంగా వ్యవహా రిస్తున్నారు.ఇక ఈ విషయం ఇలా ఉంటే మరో జటిలమైన సమస్య ఏమిటంటే మొత్తం మార్కెట్ని నిత్యం నరకం చూపిస్తుంది సెక్యూరిటీ కాంట్రాక్టు.హస్యస్పధవిషయంఏమిటంటే, వ్యవసాయ మార్కెటింగ్ చట్టంలో ఏ కాంట్రాక్టర్ అయిన కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి, అలాగే పేరు గాంచిన ఇంజనీర్ నుంచి (సర్టిఫైడ్ సర్టిఫికెట్) ఎస్టుమేషన్ పత్రాన్ని కూడా టెండర్ అప్లికేషన్ కి జతపరచాలి.అంతేగానీ ఎటువంటి అవగాహన, అనుభవం లేని వాళ్లకి కాంట్రాక్టు అప్పజెప్పడమే కాకుండా, వారించినా కాసులకు, కమిటీ, అధికారులు దాసోహం అవుతూ, అనుభవం లేని వాళ్లని అందలం ఎక్కిస్తున్నారు (గతంలో చెత్త కాంట్రాక్టు మూడు లక్షల డెబ్బై వేలకు, సెక్యూరిటీ టెండర్ని లక్ష నలభై వేలకు మరో కాంట్రాక్టర్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే) ఉదాహరణకు గత రెండేళ్లుగా ఫాకింగ్, సెక్యూరిటీ కాంట్రాక్టు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ మార్కెట్లో ట్రాఫిక్ జామ్ పై అనుభవం,అవగాహన లేక అందరికీ చుక్కలు చూపి స్తున్నారు.ఇక్కడ మరో విషయం ఏమిటంటే టెండర్ సొంతం చేసుకున్న కాంట్రాక్టర్ మాత్రం పదిమంది సిబ్బందిని టెండర్ లో చూపగా, ఫీల్డ్ పై మాత్రం ఆరు, ఏడు మంది సిబ్బందితోసరిపెడుతూనెట్టుకొస్తున్నారు.ఈ విషయం అధికారులకు, పాలకమండలి కి తెలిసిన పెడచెవిన పెట్టి , పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.గడిచిన రెండు సంవత్సరాలు మార్కెట్లో ట్రైడర్స్ ట్రాఫిక్ అష్టాద్రిగబంధంతో నరకం చూస్తూ, చేసేది ఏమీ లేక నోరుమూసుకుంటున్నారు . ఇప్పటికైనా యార్డుఅధికారులు నిద్ర లేచి టెండర్లో పాల్గొనే వ్యక్తులకి సంబంధించిన అనుభవ పత్రాలను, సదరు కాంట్రాక్టర్ కిచెందిన సిబ్బందిని (25 నుంచి 30 వయస్సు గల యువకులు గతంలో




ఇతర కంపెనీలో పని చేసిన అనుభవం కలిగి ఉండాలి) చూసి కాంట్రాక్టుఅప్పజెప్పాలని మార్కెట్ కమీషన్ ఏజెంట్లు డిమాండ్చేస్తున్నారు.ఆగమేఘల్లో టెండర్ల పిలిచి, రెండురోజుల సమయం ఇచ్చి అనుభవం లేని వాళ్లకి కట్టపెడితే ఉరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్తున్నారు ట్రైడర్స్.పబ్లిక్ నోటీసులు జారీ చేస్తే కనీసం వారం, లేదా పక్షం రోజుల కాలవ్యవధి ఇవ్వాలి, కానీ ఎంపిక శ్రేణి అధికారి, కమిటీ కలిసి వారంలోనే టెండర్ ప్రక్రియ, బాధ్యతలు అప్పజెప్పెఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.ఇలాగైతే గతం పునరావృతం అయినట్లే,ఇక ఈ బోయిన్పల్లి మార్కెట్ని, ప్రతి రోజూ పద్మవ్యూహం లో చిక్కుకుంటున్న ట్రాఫిక్ జామ్ సమస్యను ఆ భగవంతుడే కాపాడాలి.ఎందుకంటే గతంలో కాంట్రాక్టర్లను ఎంపిక చేసిన ఉన్నత శ్రేణి అధికారి, పాలక మండలి శాపమే నేటి వరకు అనుభవిస్తున్నారు కమీషన్ ఏజెంట్లు, ప్రస్తుతం కమిటీకి, ఎంపిక శ్రేణి అధికారికి ఎం అనుభవం ఉందో ప్రస్తుతం మార్కెట్లో కళ్ల ముందు కన్పిస్తున్న సమస్యలే బహు ఉదాహరణలు ఇంతకు మించి ఎం చెప్పగల్గుతాం.ఈ విధంగా వ్యవహరిస్తుంటే రాబోయే రోజుల్లో పటాన్ చెరువుమార్కెట్,భరత్ నగర్ మార్కెట్స్థలం చిన్నదైనా, ట్రైడర్స్ కొంతమంది అయినా వ్యాపారంలో ముందంజలో ఉండటమే కాకుండా మార్కెట్ ఫీజు ని అత్యతిధికంగా వసూలు చేసే అవకాశం లేకపోలేదు.

## హైదరాబాద్‌లో హోంగార్డ్స్ ధర్నా..అరెస్ట్



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** నగరంలోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద హోంగార్డ్స్ బుధవారం ధర్నాకు దిగారు. తమను పర్మినెంట్ చేస్తామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే అమలుచేయాలని హోంగార్డ్స్ డిమాండ్ చేస్తున్నారు.

కోర్టు ద్వారా వచ్చిన ఆర్డర్ ఆధారంగా హోంగార్డ్స్ ఉద్యోగాలను భర్తీ చేయాలని వారు ధర్నాకు దిగారు. అలాగే రిటైర్మెంట్ అయిన హోంగార్డ్సుకు రూ.10 లక్షలు నగదుతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని కోరారు. అన్యాయంగా ఉద్యోగం నుంచి తొలగించిన హోంగార్డ్సును వెంటనే విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ధర్నా చేస్తున్న హోంగార్డ్సును పోలీసులు అడ్డుకున్నారు. వెంటనే హోంగార్డ్సును అదుపులోకి తీసుకున్న పోలీసులు వివిధ పోలీస్‌స్టేషన్లకు వారిని తరలించారు.

**మంచిర్యాల జిల్లాలో బుధవారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం సాయంత్రం హైదరాబాద్ కు రావడానికి మంచిర్యాల రైల్వే స్టేషన్ లో ప్లాట్ ఫామ్‌లో బెంచిపై కూర్చుని సాధారణ ప్రయాణికుడిలా రైల్ కోసం వేచి చూస్తున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు,జన సమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం. ఎంత ఎదిగిన ఒదిగి ఉండే స్వభావం గల నాయకుడు కావడంతో తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు ప్రో. కోదండరాం ని ఇష్టపడతారు.**



## అడవిలో చిక్కుకున్న సందర్శకులు రక్షించాలంటూ ఆహాకారాలు

వెంకటాపురం (ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా వీరభద్రవరం అడవుల్లో చిక్కుకున్న 42 మంది పర్యాటకులు ముత్యంధార జలపాతం సందర్శనకు సందర్శకులు వెళ్లినట్టు సమాచారం.కుండపోత వర్షానికి వాగు అవతల కారడవిలో చిక్కుకొని ఆహకారాలు సందర్శకులు చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రానికి 9కి.మీ దూరంలో ముత్యంధార జలపాతాలు ఉండడంతోసెలవు దినం కావడం వలన జలపాతాన్ని చూడడానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వాగు పొంగి దిక్కుతోచని స్థితిలో పర్యాటకులు ఉన్నారు.వారిని కాపాడేందుకు స్థానిక పోలీసుల ప్రయత్నాలు చేస్తున్నట్టు స్థానికులు తెలిపారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588